

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 15, ఆగష్టు 2025 | 16 పేజీలు


## శిలాఫలకంపై పేరు లేకుండానే

# విగ్రహా ఆవిష్కరణ

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అవమానం



2వ పేజీలో...

- శిలాఫలకంపై మంత్రుల పేర్లు లేకపోవడంతో గౌడ కులస్తుల అసహనం
- సమయం లేకనే మంత్రులు, గౌడ సంఘం మండల అధ్యక్షుల పేర్లతో శిలాపాలకం ఏర్పాటు పూర్తికాలేదు
- ఈనెల 18న సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన సందర్భంగా అందరి పేర్లతో శిలాఫలకం ఏర్పాటు చేస్తాం
- గౌడ సంఘం నాయకులను, మండల అధ్యక్షుడు ఆహ్వానించి కార్యక్రమాన్ని పూర్తి చేస్తాం
- జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు వైద్యులు చంద్రశేఖర్ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్ర రవాణా శాఖ, బీసీ వెల్ఫేర్ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ కు బుధవారం జిల్లా కేంద్రమైన జగిత్యాలలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఘోర అవమానం జరిగినట్లు గౌడ సంఘాల ప్రతినిధులు చర్చించుకుంటున్నారు. తెలంగాణ గౌడ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ తమ కుటుంబ సభ్యులు సొంత ఖర్చులతో గౌడుల ఆరాధ్య దైవమైన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ గొల్లపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేశారు.

# కొత్త పులి వచ్చేసిందోచ్..

### కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లోగో మార్పు ..

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ కమిషనరేట్ పోలీస్ శాఖకు కొత్త పులి వచ్చేసింది. పోలీస్ శాఖలో జాగిలాలు ఉంటాయి తప్ప జాగ్వార్లు ఉండయనుకునే వారికి కొత్త పులి వచ్చింద నడం వింతగా అనిపించవచ్చు. కానీ ఇది నిజం. కమిషనరేట్ ఏర్పడి దాదాపు దశాబ్ద కాలం కావస్తున్న సమయంలో కమిషనరేట్కు కొత్త పోలీస్ లోగోను రూపకల్పన చేసి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ శాఖకు సంబంధించిన గతంలో ఉన్న లోగో స్థానంలో నేటి నుంచి అధికారికంగా కొత్త లోగో అమల్లోకి రానుంది.

KARIMNAGAR POLICE — WHO DARES, WINS

2వ పేజీలో...

## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్టు..

# అప్రజాస్వామికం..

**అణగారిన జాతులను అనగదొక్కడమేనా..?**
**జిల్లా స్వేరోస్ అధికార ప్రతినిధి.. ఆకినపల్లి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గొండు, ట్రైబల్, అణగారిన జాతుల కోసం ఇచ్చిన హామీలను ఒక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆత్మవలోకనం చేసుకోవాలని, ఆ ప్రజలు రేపు తిరుగుబాటు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం పతనం తప్పదని, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసులచే అక్రమ అరెస్టులు చేసి బంధించడం అప్రజాస్వామికమని కరీంనగర్ జిల్లా స్వేరోస్ అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్ గురువారం తీవ్రంగా దుయ్యబట్టారు.

2వ పేజీలో...

## పల్లె దవాఖానాకు

# దారేది



2వ పేజీలో...

# భూ సేకరణ వేగవంతం చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**




2వ పేజీలో...

## నూతన కానిస్టేబుళ్లకు

# టెక్నాలజీపై శిక్షణ ముగింపు..

### ప్రశంసా పత్రాల అందజేత

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు టెక్నాలజీ వినియో గంపై దశలవారీగా శిక్షణ తరగతులునిర్వహించినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. గురువారం రెండవ బ్యాచ్ శిక్షణ ముగించినట్లు ఆయన తెలిపారు. కమీషనరేట్ కేంద్రంలోని ఐటీ కోర్ కార్యాలయంలో పోలీసులు ఉపయోగించే వివిధ సాఫ్ట్‌వేర్‌లు, అప్లికేషన్‌లు, మరియు సాంకేతిక పరిజ్ఞానంపై ఈ శిక్షణకొనసాగిందని ఆయన వివరించారు.

### శిలాఫలకంపై పేరు లేకుండానే

# విగ్రహా ఆవిష్కరణ

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అవమానం
శిలాఫలకంపై మంత్రుల పేర్లు లేకపోవడంతో
గౌడ కులస్తుల అసహనం
సమయం లేకనే మంత్రులు, గౌడ సంఘం మండల
అధ్యక్షుల పేర్లతో శిలాపాలకం ఏర్పాటు పూర్తికా లేదు
ఈనెల 18న సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన సందర్భంగా
అందరి పేర్లతో శిలాఫలకం ఏర్పాటు చేస్తాం
గౌడ సంఘం నాయకులను, మండల అధ్యక్షుడు ఆహ్వానించి
కార్యక్రమాన్ని పూర్తి చేస్తాం
జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు వైద్యులు చంద్రశేఖర్ గౌడ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్ర రవాణా శాఖ, బీసీ వెల్ఫేర్ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ కు బుధవారం జిల్లా కేంద్రమైన జగిత్యాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఘోర అవమానం జరిగినట్లు గౌడ సంఘాల ప్రతినిధులు చర్చించుకుంటున్నారు.తెలంగాణ గౌడ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ తమ కుటుంబ సభ్యులు సొంత ఖర్చులతో గౌడుల ఆరాధ్య దైవమైన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ గొల్లపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ



ఆవిష్కరణకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, వివేక్, లక్ష్మణ్ కుమార్ లతో పాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇప్పటి వరకు బాగానే ఉన్నా శిలాఫలకంలో ప్రారంభకులైన మంత్రి పొన్నం ప్రభాకర్ పేరు గాని ఇతర ఆహ్వానితుల పేర్లు లేకపోవడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర అసహనానికి గురైనట్లు గౌడ సంఘం నాయకులు చర్చించుకుంటున్నారు. ఈ విషయం జిల్లాలోని గౌడ సంఘ ప్రతినిధులు, నాయకుల నుండి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. జిల్లాలో వైద్యునిగా, గౌడులకు నాయకుడిగా పేరొందిన చంద్రశేఖర్ గౌడ్ ఈ విషయంపై ఎందుకు నిరక్ష్యం వహించారన్న అంశంపై ఆయన అనుచర వర్గంలోనే తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ఇట్టి విషయమై జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ ను వివరణ కోరగా సమయం సరిపోకపోవడంతోనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో పాటు ఇతర మంత్రుల పేర్లు జిల్లాలోని గౌడ సంఘం నాయకుల పేర్లు ,మండల గౌడ సంఘం అధ్యక్షుల పేర్లు తో కూడిన శిలాఫలకం ఏర్పాటు చేయలేదని ఈనెల 18న సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన సందర్భంగా అందరి పేర్లతో శిలాఫలకం ఏర్పాటు చేసి గౌడ సంఘం నాయకులను మండలాలా అధ్యక్షులను ఆహ్వానించి కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఎవరు అన్యధా భావించవద్దని పేర్కొన్నారు.





### నూతన కానిస్టేబుళ్లకు

# టెక్నాలజీపై శిక్షణ ముగింపు..

## ప్రశంసా పత్రాల అందజేత

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు టెక్నాలజీ వినియోగంపై దశలవారీగా శిక్షణ తరగతులునిర్వహించినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. గురువారం రెండవ బ్యాచ్ శిక్షణ ముగించినట్లు ఆయన తెలిపారు. కమిషనరేట్ కేంద్రంలోని ఐటీ కోర్ కార్యాలయంలో పోలీసులు ఉపయోగించే వివిధ సాఫ్ట్‌వేర్లు, అప్లికేషన్లు, మరియు సాంకేతిక పరిజ్ఞానంపై ఈ శిక్షణకొనసాగిందని ఆయన వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, కమిషనరేట్ వ్యాప్తంగా నూతన కానిస్టేబుళ్లకు ప్రాథమిక శిక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి టెక్నాలజీపై పట్టు సాధించేలా ఈ ప్రత్యేక శిక్షణ అందించామని చెప్పారు. ఈ శిక్షణలో భాగంగా, పిటిషన్ డ్రాఫ్టింగ్ నుండి ఛార్జిషీట్ దాఖలు వరకు గల విధానాలు, సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ లో ఈసమన్ల జారీ అమలు, టీఎస్‌కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈసాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్ సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక మరియు ఆర్థికేత ర నేరాల గురించి, సీడీఆర్ (దిదీళి) వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ మరియు అప్లికేషన్లపై సమగ్ర శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు. నేరాల ఛేదనలో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీలు జి. విజయ కుమార్, వేణుగోపాల్, ఇన్‌స్పెక్టర్ తిరుపతి, సరిలాల్, శ్రీనివాస్, వెంకటేష్ ,శ్రీనివాస్ ,తిరుమల్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్టు.. అప్రజాస్వామికం..

## అణగారిన జాతులను అనగదొక్కడమేనా..? జిల్లా స్వేరోస్ అధికార ప్రతినిధి.. ఆకినపల్లి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గొండు, ట్రైబల్, అణగారిన జాతుల కోసం ఇచ్చిన హామీలను ఒక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆత్మవలోకనం చేసుకోవాలని, ఆ ప్రజలు రేపు తిరుగుబాటు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం పతనం తప్పదని, బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసులచే అక్రమ అరెస్టులు చేసి బంధించడం అప్రజాస్వామికమని కరీంనగర్ జిల్లా స్వేరోస్ అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్ గురువారం తీవ్రంగా దుయ్యబట్టారు. ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలో అడవిని అమ్మగా భావించి, ఏళ్ల తరబడి ఆ పోడు భూములను దున్నుకుని జీవిస్తున్న గొండు, ట్రైబల్, ఆదివాసీ, అణగారిన వర్గాలకు 2006 సంవత్సరంలోనే అప్పటి పాలకప్రభుత్వాలు పోడు భూమిపై హక్కు కల్పించిందన్నారు. అలాంటిది ఆ భూముల కోసం ఆదిలాబాద్ జిల్లా (ఆసిఫాబాద్ జిల్లా) దిండ, దాని పరిసర గ్రామాల నుండి పోడు భూముల పట్టాల సాధన కోసం 400 కిలోమీటర్లు ఖాళీనడకన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడానికి అణగారిన ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మరికొంత మంది నేతలు ప్రజాస్వామ్యబద్ధంగా వారి నిరసన తెలపడానికి బయలుదేరగా, బడుగుల ఉద్యమం రేపు ఎక్కడ ఉప్పెనగా మారుతుందోనన్న భయంతో పోలీసులు అక్కడి గొండు ప్రజలను, ప్రవీణ్‌కుమార్‌ను అక్రమంగా అరెస్టు చేసి, బంధించడం అణగారిన వర్గాలను అణగదొక్కడం కాదా..? అంటూ ప్రవీణ్ సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఉన్నతమైన చదువులు చదివి, తాను చేసిన పోలీస్ ఉద్యోగంలో పాలక ప్రభుత్వాల పాలన, ప్రజాస్వామ్యబద్ధంగా జరగడానికి ఆయన ఉద్యోగం చేసిన కాలంలో అనాడు ప్రజాస్వామ్యానికి మచ్చరాని వ్వలేదని, ఈరోజు ఉద్యోగానికి రాజీనామా చేసి మట్టిని పిసుక్కుని జీవిస్తున్న మట్టి మనుషుల కోసం దళితవర్గాల నేత ప్రవీణ్‌కుమార్ అండగా నిలిస్తే.. జీర్ణించుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయడం ఏ వర్గం శ్రేయస్సు కోసమని ప్రవీణ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు గొండు జాతి ప్రజలకు ఇచ్చిన హామీలను ఆత్మసాక్షిగా మరోమారు నెమరువేసుకుని, వారికి పట్టాలు ఇవ్వాలని స్వేరోస్ అధికార ప్రతినిధి ప్రవీణ్ డిమాండ్ చేసారు. బడుగు, బలహీన వర్గాలను నిమ్మజాతి ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఈరోజు గొండు జాతి రైతుల చేతులకు సంకెళ్ల వేయడం ఈ ప్రభుత్వ ఆరాచక పాలనకు రేపు రానున్న తరాలకు ఏ చరిత్రలో.. ఏ సిరాతో రాస్తారో.. మేధావివర్గాలు, ప్రజాస్వామ్యవాదులు సమాలోచనలు చేయాలని ప్రవీణ్ తన ఆవేదన వ్యక్తం చేసారు. ఓట్లేసి గెలిపించిన పాపానికి ఆ భూములకు పట్టాలు అడుగుతే ఆ చేతులకు సంకెళ్ల వేస్తారా..? డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నిమ్మజాతుల ప్రజలకు ప్రజాస్వామ్య పద్ధతులలో పాలక ప్రభుత్వాలు అండగా నిలవాలని రాజ్యాంగంలో చెప్పిన విషయాలను మన పాలకులు గుర్తేరుగాలి. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు రాష్ట్రంలో ఆయన ఒక దర్పణం అని, రాజ్యాంగ పరిధి దాటిన సందర్భాలు ఎక్కడైన ప్రభుత్వం చూపించ గలదా..? చట్టాన్ని నమ్ముకుని ఆ చట్టాన్ని రక్షించి, పాలకప్రభుత్వానికి ప్రజాస్వామ్యంలో ఓట్లేసిన ప్రజలకు ఒక సేవకునిగా పనిచేసిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైన తక్షణమే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఇతర నాయకులను తక్షణమ విడుదల చేయాలని స్వేరోస్ అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేసారు. నిమ్మజాతి ప్రజలను అనగదొక్కాలని మానుకోకపోతే ప్రభుత్వం పతనం అంచుల్లో కురుకుపోవడానికి సిద్ధంగా ఉందని ప్రవీణ్‌కుమార్ జోస్యం చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్టు అయ్యారన్న వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండడంతో, స్వేరోస్‌లో పనిచేస్తున్న నాయకులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావివర్గాలు ఆయన అరెస్టును తీవ్రంగా ఖండించారు.

# భూ సేకరణ వేగవంతం చేయాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా నుంచి వెళ్తున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూ సేకరణ వేగవంతం చేయాలన్నారు. ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.భారత జాతీయ రహదారి సంస్థ ప్రాజెక్ట్ సంచాలకుడు దుర్గాప్రసాద్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబులతో కలెక్టర్ పమేలా సత్పతి భూసేకరణ సమస్యలపై సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఇదివరకే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని త్వరగా స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సేకరణ విషయంలో అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి సేకరణకు సహకరించేలా చూడాలన్నారు. భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు స్వాధీనం చేయాలని సూచించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

# కొత్త పులి వచ్చేసిందోచ్..

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లోగో మార్పు ..

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ కమిషనరేట్ పోలీస్ శాఖకు కొత్త పులి వచ్చేసింది. పోలీస్ శాఖలో జాగిలాలు ఉంటాయి తప్ప జాగ్వార్లు ఉండయనుకునే వారికి కొత్త పులి వచ్చిందనడం వింతగా అనిపించవచ్చు. కానీ ఇది నిజం. కమిషనరేట్ ఏర్పడి దాదాపు దశాబ్ద కాలం కావస్తున్న సమయంలో కమిషనరేట్కు కొత్త పోలీస్ లోగోను రూపకల్పన చేసి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ శాఖకు సంబంధించిన గతంలో ఉన్న లోగో స్థానంలో నేటి నుంచి అధికారికంగా కొత్త లోగో అమల్లోకి రానుంది. కొత్తగా ఆవిష్కరించబడిన ఈ లోగో ధైర్యం చేసేవాడు గెలుస్తాడని పదాలు ఉండడంతోపాటు కొత్తగా అశోక చక్రం, నాలుగు సింహాలు దేశభక్తిని ప్రజల పట్ల నిబద్ధతను ప్రతిబింబించేలా రూపకల్పన చేశారు. దీనికి రాష్ట్ర డిజిపి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఇకనుండి పోలీస్ కమిషనరేట్ లోని పోలీస్ సిబ్బంది యూనిఫామ్ లు, వాహనాలు, అధికారిక పత్రాలపై ఉపయోగించబడుతుందని సిపి గౌస్ ఆలం పేర్కొన్నారు.

# పల్లె దవాఖానాకు దారేది

**ప్రభాతవార్త, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాకు దారి లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని మండల బిజెపి మాజీ అధ్యక్షులు సంతోష్ ఆరోపించారు.చిన్న వర్షానికి కూడా దారి లేకపోవడంతో బురదలోనే రోగులు పడుకుంటూ హాస్పిటల్ కు వెళ్తున్నారని తెలిపారు.అత్యవసర వైద్య సేవలు పొందడంలో రోగులు, వృద్ధులు,గర్భిణీలు తీవ్ర కష్టాలను ఎదురుకుంటున్నారన్నారు. రోజూ వందలాది మంది వైద్య సేవల కోసం వస్తున్నా, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అన్న ఆందోళన ప్రజల్లో నెలకొంద న్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే పల్లె దవాఖానాకు సంబంధిత అధికారులు రహదారి ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.



# రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారు

**-ఎన్నికల కమిషన్ పై చర్య తీసుకోవాలి**
**-ఎన్నికల కమిషన్ పట్ల ప్రజల విశ్వాసం కోల్పోవద్దు**
**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





రాజ్యాంగాన్ని కూని సేయడం సరికాదని, ఓట్ల తొలగింపు పై ఎన్నికల కమిషన్ పై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుఅఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులతో తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు.రాహుల్ గాంధీ జిందాబాద్..రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి. రేవంత్ రెడ్డి నాయకత్వం.. జీవన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి..అంటూ నినాదాలు చేశారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ..ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వ ఒత్తిళ్లకు లొంగిపోయిందని ఆరోపించారు.ఢిల్లీలో ఎన్నికల కమిషన్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దొంగ ఓట్ల నమోదును బీజేపీ ప్రోత్సహిస్తోందని విమర్శించారు.ఉత్తరాది రాష్ట్రాల్లో ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడిందని ఆరోపించారు.బీహార్ లో 65 లక్షల ఓట్లు తొలగించారు.ఓటర్లు చనిపోయారని బతికి ఉన్న వారి ఓట్లను తొలగించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అనుకూల ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారు.ఎన్నికల కమిషన్ అక్రమాలను ప్రజాస్వామ్యవాదులు ఎండగట్టాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగాన్ని కూనీ చేస్తున్న మోదీ కి ప్రజలు తగిన గుణపాఠం చెబుతామన్నారు.ఎలక్షన్ కమిషన్ పై చర్యలు తీసుకొని, ప్రజల్లో ఎన్నికల కమిషన్ పై నమ్మకం కల్పించాలని సుప్రీమ్ కోర్టు కు విన్నవించారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించేది ఎన్నికల కమిషన్..ప్రజల విశ్వాసం కోల్పోతే ప్రజాస్వామ్యంపై నమ్మకం సన్నగిల్లుతుంది.ఓటర్ లిస్ట్ తయారూ చేసి, ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్ పై నమ్మకం కోల్పోవాల్సి వస్తుంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారు రెండు చోట్ల ఓట్లు వేస్తున్నారు.హైదరాబాద్ లో నమోదు చేయబడిన ఓటర్ లిస్ట్ లో ఆంధ్రా ప్రాంతానికి చెందిన వారు రెండు రాష్ట్రాల్లో ఓటు వేస్తున్నారు. శేరిలింగం పల్లి, కుత్బుల్లాపూర్, జూబ్లీహిల్స్ వంటి శాసన సభ స్థానాల్లో ఆంధ్రా ఓటర్లుతెలంగాణ శాసన సభ ఎన్నికల్లో ప్రభావితం చేస్తున్నారు. మహారాష్ట్రలో నకిలీ ఓట్లు చేర్చబడి, ఫలితాల పై ప్రభావం చూపింది.భారత పౌరుడిగా గుర్తింపు పొందాలంటే సహజంగా ఆధార్ కార్డు తో గుర్తిస్తుందగా,ఓటరుగా గుర్తింపు 11 పత్రాల్లో ఆధార్ కార్డు లేకపో వడంతో ఓటర్లు ఎన్నికల కమిషన్ పై విశ్వాసం కోల్పోతున్నారు. రెండు ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు గుర్తించి తొలగించాలి.. ఆధార్ కార్డుతో ఓటర్ కార్డు లింక్ చేస్తే దొంగ ఓట్లు నివారించవచ్చు.అమెరికా లాంటి దేశంలో బ్యాలెట్ వినియోగిస్తున్నారని, ఓటర్ కు విశ్వాసం కలిగించేందుకు తిరిగి ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ ఉపయోగించాలని కోరారు.ఎలెక్ట్రిక్ మిషన్ల స్థానంలో బ్యాలెట్ పేపర్ ప్రవేశపెట్టాలి.ఆధార్ కార్డు తో ఓటర్ కార్డుకు అనుసంధానం చేయాలి.బీహార్‌లో ఆధార్ కార్డును ఓటర్ గుర్తింపు కార్డుగా అనుమతించాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ గుండు జగదీశ్వర్ బండ భాస్కర్ రెడ్డి మన్సూర్ జీవన్ టిప్పర్ అనిత వల్లపు రేణుక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేయాలని కోరిన కాలనీ వాసులు

**-అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



42వ వార్డు లోని షాహాబాజ్ మసీద్ రోడ్ పూర్తిగా చెడిపోవడం వలన వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని ఈ విషయం మైనార్టీ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ మరియు మైనార్టీ నాయకులు సుల్తాన్ ఉద్దీన్ అహ్మద్ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే రోడ్ వెయ్యాలని మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగింది.వెంట గోలి శ్రీనివాస్,మైనార్టీ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అనీస్ ఖతీజా ఖాజా హసీబ్ ఉద్దీన్, మైనార్టీ నాయకులు సుల్తాన్ ఉద్దీన్ అహ్మద్,మీర్ ఖాజిం అలీ, సలాఉద్దీన్ మున్నా, ఇర్ఫాన్ ఖాన్ , సుభాన్, షజీ ఫిరోజ్, జమ్మూ, దుమ్మల రాజ్ కుమార్, మాజీ కౌన్సిలర్ ఫర్హీన్ సుల్తానా మన్సూర్, ఖాళీం ఖాన్, ముసాన్ ఉల్ హక్, నహిద్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య...

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన పానుగంటి విజయ్ కుమార్ భార్య ప్రమీల గురువారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.... పానుగంటి విజయ్ కుమార్ తన భార్య ప్రమీలతో గ్రామంలోనే నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, చిన్న కుమారుడు హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. కాగా కుటుంబ కలహాల కారణంగా గురువారం బాత్ రూంలోని రాడు కు ఉరేసుకొని ఆత్మహత్య కు పాల్పడింది. భర్త విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

## మనస్థాపం చెంది వ్యక్తి ఆత్మహత్య

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గర్వంద కవిత భర్త అయినా గర్వంద శ్రీనివాస్ ఐదు లక్షల అప్పు అవడంతో పాటు భార్య ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో మనస్థాపం చెంది 2025 ఆగష్టు 12వ తేదీ మంగళవారం రోజున మధ్యాహ్న సమయంలో గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర గుర్తుతెలియని పురుగుమందు తాగడంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు 2025 ఆగష్టు 14 గురువారం రోజున మధ్యాహ్న సమయంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు ఫిర్యాదు అందుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## నీటి పారుదల శాఖ జగిత్యాల సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీఓలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇటీవలే నీటిపారుదల శాఖలో జగిత్యాల సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ గా



పదోన్నతి పై విధులలో చేరిన శ్రీ మిట్టపెల్లి రమేష్ నీ టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉద్యోగులు పుష్ప గుచం అందించి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి ఈ సందర్బంగా పర్యవేక్షక ఇంజనీర్ మిట్టపెల్లి రమేష్ గారితో జిల్లాలోని నీటి పారుదల శాఖ ఉద్యోగులకు సంబంధించి వివిధ సమస్యలపై చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమం లో టిఎన్జీఓ నాయకులు సల్వాజీ శ్రీనివాస్, సొహెల్ బాబు, రాములు, మధుకర్, లక్ష్మీనారాయణ, బైగ్, మోబిన్, నరేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పత్తి చేను ధ్వంసం

**-పలువురుపై కేసు నమోదు**

ప్రభాతవార్త కొనరావుపేట:

అకారణంగా పత్తి చేను ధ్వంసం చేసిన పలురూపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరణ ప్రకారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన మండే ఎల్లయ్య అనే రైతుకు చెందిన సుద్దాల గ్రామ శివారులోని సర్వేనెంబర్ లో ఎకరం 30 గుంటలు ఉండగా అందులో పత్తి చేను సాగు చేస్తున్నాడు. కాగా ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ కు చెందిన కుడుకల రాములు ఎల్లయ్య మంజుల మరికొంతమంది పత్తి చేను ధ్వంసం చేశారు. ధ్వంసం చేసిన వారిపై బాధితుడు ఫిర్యాదు చేయగా ఎస్సై ప్రశాంత్ రెడ్డి విచారణ జరిపి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధితుడు ఎల్లయ్య కుటుంబ సభ్యులు పత్తి చేను ధ్వంసం చేయడం పట్ల రో ధిస్తున్నారు. ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

## మనస్థాపం చెంది వ్యక్తి ఆత్మహత్య

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గర్వంద కవిత యొక్క భర్త అయినా గర్వంద శ్రీనివాస్ ఐదు లక్షల అప్పు అవడంతో పాటు భార్య ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో మనస్థాపం చెంది 2025 ఆగష్టు 12వ తేదీ మంగళవారం రోజున మధ్యాహ్న సమయంలో గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర గుర్తుతెలియని పురుగుమందు తాగడంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు 2025 ఆగష్టు 14 గురువారం రోజున మధ్యాహ్న సమయంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు ఫిర్యాదు అందుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## గంగాపురి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**-యువకుడు దుర్మరణం**

మంథని రూరల్ ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని గంగపురి చౌరస్తా వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం పాలయ్యారు. మంథని నుండి పెద్దపల్లి వైపు వెళుతున్న యమహా బైకును టిప్పర్ లారీ ఢీకొన్న సంఘటనలో పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు ద్విచక్ర వాహనంపై మంథని కి వచ్చి పెద్దపల్లి వైపు వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. ద్విచక్ర వాహనంపై ఇద్దరు ప్రయాణిస్తుండగా ఒకరు అక్కడికి అక్కడే మృతిచెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు క్షతగాత్రున్ని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.పోలీసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితులకు 5 సంవత్సరాల జైలు

వేములవాడ, ప్రభాతవార్త.

హత్యాయత్నం కేసులో ఆరుగురు నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష పడింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ ఒక ప్రకటనలో వివరించారు. చంద్రగిరి గ్రామానికి చెందిన ముత్త ఎల్లయ్య, అతని కొడుకు శరత్ 25.12.2020న తన పొలం దున్నుతుండగా తన భూమి పక్కన గల అదే గ్రామానికి చెందిన దేశవేని లింగయ్య, దేశవేని కనకరాజు, దేశవేని శ్రీనివాస్, దేశవేని కనకవ్వ, దేశవేని సరోజన, చొక్కల్ల తిరుమల్లు భూమి విషయంలోని పాత గొడవలు మనసులో పెట్టుకొని వీరు ఎల్లయ్య కొడుకు శరత్‌పై దాడి చేయగా, శరత్ తీవ్ర రక్తగాయం కాగా, చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించి, వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఎల్లయ్య ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.అప్పటి సిఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో ఛార్జ్ షీటు దాఖలు చేయగా సిఎంఎస్ ఎస్ఐ రవీంద్ర నాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్‌లు కోర్టులో సాక్ష్యులను ప్రవేశ పెట్టగా, ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజిరెడ్డి వాదించగా, కేసు పూర్వాపరాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ ఆరుగురు నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష, 500 రూపాయల జరిమానా విధించినట్లు సిఐ వివరించారు. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు సిఐ వెంకటేష్, ప్రస్తుత సిఐ వీర ప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి, సిఎంఎస్ ఎస్ఐ రవీంద్ర నాయుడు, సిఎంఎస్ కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ఆర్పీల సమస్యలు పరిష్కరించాలంటూ వినతి

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిదిలో పని చేస్తున్న రిసోర్స్ పర్సన్స్ లకు 6 నెలల పెండింగ్ జీతాలు ఇప్పించి అధికారుల ఒత్తిడి, వెట్టిచాకిరీలను అరికట్టి, ప్రభుత్వ పరంగా నిధులు కేటాయించి గౌరవ వేతనాలు ఇచ్చి పిఆర్సి అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ అరవింద్ కు వినతిపత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యము మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ, వారిలో ఆర్థిక పురోగతి సాధించడములో శక్తివంచదన లేకుండా కృషి చేస్తున్నామని, ప్రభుత్వానికి అవసరమైన అన్ని రకాల సర్వేలు నిర్వహించి సమగ్రమైన పూర్తి సమాచారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు మహిళలను సమీకరించడములో, ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడములో గురుతరమైన బాధ్యతలను ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువగా మోస్తున్నామన్నారు. మార్చి 2025 నుండి 2025 ఆగస్టు వరకు రావలసిన 6 నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని, అధికారులు చేస్తున్న ఒత్తిడి, వేధింపులు, వెట్టిచాకిరిలను అరికట్టాలన్నారు. జీవో నెం. 164 ప్రకారం విఎల్ఆర్ స్త్రీనిధి, లోకల్ బాడీ నిధుల నుండి ఆర్పిలకు గౌరవ వేతనాలు ఇవ్వాలనే నిబంధనలను తొలగించి ఎస్ఈఆర్ పి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వివోఏ మాదిరిగా ప్రభుత్వపరంగా ప్రత్యేక నిధులు కేటాయించి గౌరవ వేతనాలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వము అన్ని రంగాల వారికి 30శాతం పిఆర్సి అమలు చేసి ఆర్పి లకు మాత్రమే ఇవ్వలేదన్నారు. పై సమస్యలతో పాటు మరిన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మారుపాక అనిత, ఉపాధ్యక్షురాలు గన్నవరం శ్రావణి, కార్యదర్శి కటకం మానస, సహాయ కార్యదర్శి అల్లే మాధవి, కోశాధికారి ఆడెపు వసంత తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



రాబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పురపాలక సంఘం ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేయాలని కోరుతూ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి మున్సిపల్ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా రోడ్లు, వీధి వాహనాలు దీపాలు , తాగునీటి సౌకర్యలను కల్పించాలన్నారు. నిమజ్జనం సందర్భంగా వినాయకులు తరలి వెళ్లే రహదారులపై దృష్టి సారించాలని, ఆ రహదారుల స్థితిగ తులను తెలుసుకొని, ముఖ్యంగా గుంతల రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చుడానికి చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నామన్నారు. దీనికి కమిషనర్ రవీందర్ సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు పెండెం గణేష్ తెలిపారు.

## ఘనంగా ఎసిపి గజ్జి కృష్ణ పుట్టినరోజు వేడుకలు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని బాయమ్మపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా టాపసులు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ మాట్లాడుతూ ఎసిపి గజ్జి కృష్ణ యాదవ్ ఎంతో మృధుస్వభావి మంచి మనసున్న మహారాజు తను ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఇంకా ఉన్నత పదవులు ఆవరోదించాలని తనకు ఓదెల శ్రీ భ్రమరాంబకు మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నా ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ మాజీ సర్పంచ్ తెలుసురి కొమురయ్య యాదవ్ యాదవ సంఘం నాయకులు గాలి రాజు యాదవ్ మద్దూరి కుమార్ యాదవ్ బండారి శ్రీను యాదవ్ రసాల అశోక్ యాదవ్ తోకల మహేందర్ యాదవ్ మద్దూరి గంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రైమరీ స్కూల్‌కి సౌండ్ సిస్టం అందజేత

మేడిపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని..కొండాపూర్ ప్రాథమిక పాఠశాలకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలకు అవసర నిమిత్తం రూ. 18వేల విలువైన సౌండ్ సిస్టంను గుండేటి సూర్యప్రకాష్, వెంకటేష్ సోదరులు వారి తండ్రి గుండేటి మీనయ్యల జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందజేశారు. పాఠశాలకు మ్యూజిక్ సిస్టం అందజేసిన ఇరువురిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## నాణ్యతలేని ఆహారం విక్రయం

**-సాయి లీల రెసిడెన్సి కి భారీ జరిమానా**

**-సీజ్ చేయాలంటూ ప్రజా సంఘాల విన్నపం**





గోదావరిఖని, ప్రభాతవార్త:

నాణ్యత లేని ఆహార పదార్థాలు వడ్డిస్తున్న సాయిలీల రెసిడెన్సీ హైకింగ్ ఫామిలీ రెస్టారెంట్‌కు గురు వారం రామగుండం నగర పాలక సంస్థ పదివేల రూపాయల జరిమానా విధించింది..తనకు వడ్డించిన ఆహారం న్నాణ్యగా లేదని ఒక వినియోగ దారుడు నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీకి గురువారం సాయంత్రం ఫోన్ ద్వారా సందేశం పంపించడంతో స్పందించిన ఆమె వెంటనే తనిఖీ చేయవలసిందిగా నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీకి వెళ్లిన నగర పాలక సంస్థ అధికారులు అక్కడ న్నాణ్యగా లేని ఆహార పదార్థాలు గుర్తించి జరిమానా విధించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి ఆధ్వర్యంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ తదితరులు ఈ తనిఖీలు నిర్వహించారు

# కోరుట్ల వార్త



## మృతుని కుటుంబానికి పరామర్శ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీరాముల శ్రీధర్ గల్ఫ్ కార్మికుడు ఇటీవల ఎయిర్పోర్టులో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు దారిశెట్టి రాజేష్, కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :





పట్టణంలోని కల్లూరులో గల పీఎం శ్రీ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కెపిఎస్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు వేడుకలు భక్తి భావంతో, ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, రాధ వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థుల చిన్ని కృష్ణుడు రాధ వేషధారణలో ఉట్టి కొట్టారు. కెపిఎస్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మాట్లాడుతూ భారతీయసాంప్రదాయంలో పండుగల ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. పండుగలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఒకటని, కృష్ణుని లీలలు వివరిస్తూ దొంగ తనంగా వెన్నను దొంగిలించడం, రాక్షస సంహారం చేసి దుష్టులను శిక్షి ంచి మంచి వారిని కాపాడడంలో లీలలను ప్రదర్శించాడని, ఆ లీలలను గుర్తు చేసుకొంటూ ప్రజలందరూ ఐకమత్యంగా ఉంటూ ఉట్టి కొట్టి రంగులు చల్లుకొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 16న జిల్లాస్థాయి వాలీబాల్, ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఈ నెల 16న జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 15 బాల, బాలికలకు వాలీబాల్, 64వ సుబ్రతో ఫుట్ బాల్ అండర్ 15 బాలురు, అండర్ 17 బాలురకు ఎంపిక పోటీలు ఎన్టీపీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు. ఉదయం 9 గంటలకు మైదానంలో రిపోర్ట్ చేయాలని, అర్హత ఫారంతోపాటు బోనఫైడ్ బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ జతచేసి తీసుకురావాలని తెలియజేశారు. వాలీబాల్‌కు ఎంపికైన జట్లు ఈనెల 18, 19 తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలకు, అలాగే ఫుట్ బాల్ ఎంపిక జట్లు ఈనెల 21, 22 తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలియజేశారు.

## సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

విద్య, వైద్య శాఖ క్రింద పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా, వైద్య శాఖ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,టి.జి.ఈ. డబ్ల్యూ. ఐ.డి.సి ద్వారా జిల్లాలో చేపట్టిన పీఎం శ్రీ పాఠశాల అభివృద్ధి పనులు, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, 10 కోట్ల రూపాయలతో గోదావరిఖని లోని శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణ పనులు, కోటి 34 లక్షల రూపాయలతో సుల్తానాబాద్ లో చేపట్టిన



బాలల సదనం నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. శాతవాహన యూనివర్సిటీ అడ్మిన్ బ్లాక్ నిర్మాణం బేస్మెంట్ స్థాయికి చేరుకుందని, రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. బాలల సదనం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, వాటిని పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలను పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. టి.ఎస్.ఎం.డి.సి ద్వారా జిల్లాలో 23 కోట్ల 75 లక్షలతో గోదారికనే ఆసుపత్రి నందు చేపట్టిన 50 పడకల క్రెటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో చేపట్టిన నర్సింగ్ కళాశాల, 51 కోట్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన వంద పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకుని రావాలని అన్నారు. అభివృద్ధి పనులకు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నిర్మాణ పురోగతి వివరాలను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూముల బదలాయింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో టీజీఈ డబ్ల్యుఐడిసిఈఈ అశోక్ కుమార్, ఏఈ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వ నిబద్ధతను ప్రజలకు తెలియజేసేల తిరంగా ర్యాలీ

### ఆపరేషన్ సింధూర్ విజయం... జాతి విజయం

### బిజెపి పెద్దపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**




భారత సైన్యం సాధించిన విజయాలను, మోదీ ప్రభుత్వ నిబద్ధతను ప్రజలకు తెలియజేసేలా తిరంగ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని బిజెపి నాయకులు అన్నారు. తిరంగా యాత్ర కన్వీనర్ ఎల్లంపల్లి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలో గురువారం అయ్యప్ప టెంపుల్ నుండి అమర్ నగర్, మజీద్, జెండా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మే నెలలో జమ్మూ కాశ్మీర్లోని పహాల్గం ప్రాంతంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దమనకాండకు ప్రతీకారంగా పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను అణచివేయడానికి చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయం సాధించడం జరిగిందని తెలిపారు. ఈ విజయాన్ని బీజేపీ జాతీయ పార్టీ దేశవ్యాప్తంగా తిరంగ యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా ఠాగూర్ రామ్ సింగ్, జంగా చక్రధర్ రెడ్డి, పల్లె సదానందం, నల్ల మనోహర్ రెడ్డి పాల్గొనగా, నాయకులు అక్కేపల్లి క్రాంతి, మోర మనోహర్, కాసానగొట్టి విజయ్, కోమరిశెట్టి రమేష్, మంతెన కృష్ణ, బెజ్జంకి దిలీప్, పర్స శంకర్, మెరుగు రవీందర్, ముత్యాల సంతోష్, రేవల్ల సందీప్, సానకొండ సంపత్, వాడ్కాపురం ఆనంద్, బండ కరుణాకర్, నూనె వెంకటేష్, దూలం సతీష్, సుద్దాల సతీష్, భూషణ వేన శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## ఈ నెల 17న మంథనిలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మహాసభలు

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపల్లి రవీందర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఈ నెల 17న మంథనిలో సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ 4వ మహాసభలు జరుగనున్నాయని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపల్లి రవీందర్ తెలిపారు. బుధవారం పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభలకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు హాజరవుతారని తెలిపారు. గత మూడు సంవత్సరాల కాలంలో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, చేసిన పోరాటాల గురించి సమగ్రంగా చర్చించి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కర్తవ్యాలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలోని అన్ని విభాగాల నుండి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.వెంకటస్వామి, మండల అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి చంద్రయ్య, బొంకూరి సాగర్, కమిటీ సభ్యులు బదుగు అంజయ్య, బొంకూరి శంకర్, మద్దెల రాజయ్య, కవ్వంపల్లి భూలక్ష్మి తదితరులున్నారు

## ఖనిలో ప్రారంభమైన ప్రకృతి వైద్య చికిత్స శిబిరం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



గోదావరిఖని స్వతంత్ర చౌక్‌లోని సిగ్మా ఆసుపత్రిలో రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రకృతి వైద్య చికిత్స శిబిరం గురువారం ప్రారంభం అయ్యింది. రాజస్థాన్‌కు చెందిన డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవన సంస్థాన్ సంస్థ ద్వారా 200 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన వారికి వైద్య బృందం డాక్టర్ డీకే వైష్ణవ్, టిహెచ్ ఆకాష్ శర్మ, పిహెచ్ విష్ణు లాండ్యే ఉచిత ప్రకృతి వైద్య చికిత్స చేస్తున్నారు. గురువారం ప్రకృతి వైద్య శిబిరాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గోదావరిఖని అధ్యక్షులు క్యాస శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం లయన్స్ క్లబ్ వారు ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారని, దీర్ఘకాలిక వ్యాధులైన మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, తల, మెడ, కీళ్ల నొప్పి, అధిక బరువు, థైరాయిడ్, వెరికోస్, మధుమేహం, పక్షవాతం తదితర 100కు పైగా సమస్యలను ఈ వైద్యం ద్వారా నయం చేసుకోవచ్చని, నిత్య జీవన విధానంలో ఆరోగ్య సూత్రాలు వైద్యుల సూచనలు పాటించాలని, ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 19 వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లకొండ ఎల్లప్ప, ట్రెజరర్ రాజేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌సిపి మల్లికార్జున్, ఆర్‌సి కజాంపురం రాజేందర్, సీనియర్ సభ్యులు బంక రామస్వామి, పి.శరత్ బాబు, బేణి గోపాల్ త్రివేది, సత్యనారాయణ, రంగమ్మ తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ I జిఎం కార్యాలయం ముందు ధర్నా

**గోదావరిఖని, ప్రభాతవార్త.**




సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం 17 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు ధర్మపురి మాట్లాడుతూ సింగరేణిలో పెండిరగ్‌లో ఉన్న స్వంత ఇంటి కల నెరవేర్చాలన్నారు. పెర్క్‌పై ఇన్‌కంట్యాక్స్ సింగరేణి సంస్థనే చెల్లించాలన్నారు. 202425 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలలో 35 శాతం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గత తొమ్మిది నెలలుగా రెఫరల్ పేరిట కాలయాపన చేసి జ్యులై 31న 55 మందికి నిర్వహించిన మెడికల్ బోర్డులో కేవలం 5 గురు కార్మికులను అన్‌ఫిట్ చేసి మిగతా వారందిరిని ఫిట్ ఫర్ జాబ్‌గా చేయడం వలన వారు ఒక్కొక్కరు దాదాపు 10 లక్షల రూపాయలు జీతం నష్టపోయారని, వారికి వెంటనే మళ్ళీ మెడికల్ బోర్డు నిర్వహించి అందరిని అన్‌ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మారు పేర్ల పేరిట కాలయాపన చేస్తున్న 600 మంది కార్మికుల కొడుకులకు త్వరతగతిన ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు సదానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి దాస్, రీజియన్ జనరల్ సెక్రటరీ కటెసన్ శ్రీను, బ్రాంచ్ కార్యదర్శులు గుండేటి శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, గడ్డం వెంకన్న, కేంద్ర కమిటీ నాయకులు తాటి రాజయ్య, మంద రమేష్, పుట్ట రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కూచినపల్లి శంకర్, ఫిట్ సెక్రటరీలు గాదె సంపత్, సిరిపురం నర్సయ్య, సదానందం, నారాయణ, కంకల రమేష్, పూసల శ్రీనివాస్, పొన్నం సంపత్ తదితరలున్నారు.

## ప్రపంచంలోనే అతి చిన్న పెన్సిల్ గ్రాఫైట్ జాతీయ జెండా

**ఓదెల, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలో ఓదెల మండలం లోని మడక గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ప్రభుత్వ చిత్రకళా ఉపాధ్యాయుడు ఆడెపు రజినీకాంత్ 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పెన్సిల్ గ్రాఫైట్ పై 4 మిల్లీమీటర్ల ఎత్తు 2 మిల్లీమీటర్ల వెడల్పు ఉన్న భారత జాతీయ జెండాను సుమారు గంట పాటు శ్రమించి తయారు చేశారు. అదేవిధంగా చాక్ పీస్ పై కూడా 7 మిల్లీమీటర్ల ఎత్తు 5 మిల్లీమీటర్ల వెడల్పు ఉన్నటువంటి భారతీయ జాతీయ జెండాను సుమారు గంట పది నిమిషాల పాటు చెక్కి త్రివర్ణ రంగులు అద్దారు. చాక్ పీసులపై హ్యాపీ ఇండిపెండెన్స్ డే ఆంగ్ల అక్షరాలను 6 మిల్లీమీటర్ల ఎత్తు 5 మిల్లీమీటర్ల వెడల్పుతో సుమారు 45 నిమిషాల పాటు స్తంభించి గుండు పిన్ను సహాయంతో చెక్కి భారత ప్రజలకు తన సూక్ష్మకళ ద్వారా 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రజనీకాంత్ ఇంతకుముందు చాక్ పీస్ పై భారత జాతీయ గీతం జనగణమన 278 అక్షరాలను, జాతీయ గేయం వందేమాతరం 284 ఆంగ్ల అక్షరాలను చాక్ పీస్ అలాగే బియ్యపు గింజల పై రాశారు. అదేవిధంగా 1.5 సెంటీమీటర్ ఎత్తు ఉన్న చాక్ పీస్ లపై 78 భారత జాతీయ జెండాలను తయారు చేశాడు. అదేవిధంగా ఒకే చాక్ పీసు పై రెండు మిల్లీమీటర్ల ఎత్తులో 78 త్రివర్ణ పథకాలను చెక్కారు ఇతని ప్రతిభ చూసి గుగులవారు గూగుల్ వికీపీడియాలో రజనీకాంత్ పూర్తి సమాచారం పొందుపరిచారు ఈ పెన్సిల్ గ్రాఫైట్ జాతీయ జెండాను ప్రపంచంలోని వివిధ బుక్ ఆఫ్ రికార్డులకు ప్రతిపాదనలు పంపినట్లు రజనీకాంత్ తెలిపారు.

## చైర్మన్ గా నియమితులైన చీకట్ల మొండయ్యకు ఘన సన్మానం

**ఓదెల ,ప్రభాతవార్త:**

ఓదెల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా నియమితులైన చీకట్ల మొండయ్యకు, ఆలయ కమిటీ డైరెక్టర్ తీర్థాల రాజార్నా ను ఓదెల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు ఘనంగా సన్మానం చేసినారు. అనంతరం పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ చీకట్ల మొండయ్య నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు పద్మశాలి కుల బాంధవులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, మెరుగు భీష్మాచారి క్యాతం వెంకటేశ్వర్లు , రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్ తాటికొండ రామచంద్రం క్యాతం సత్యనారాయణ తుమ్మ మధుకర్, డాక్టర్ మాటేటి రాజు సింగం నరసింహులు, శంకర్, రాజేందర్ సత్యనారాయణ గుండేటి కుమార్, జగన్ మల్లేశం సాగర్ సదానందం తో పాటు పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# న్యాయవాదుల సంక్షేమమే తెలంగాణ బార్ కౌన్సిల్ లక్ష్యం

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:

ఔ రాష్ట్రం లోని న్యాయవాదుల అందరి సంక్షేమం కోసమే తెలంగాణ బార్ కౌన్సిల్ ఉందని కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్దన్ అన్నారు. గురువారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ కు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్ పనిచేస్తుందని అన్నారు. ప్రతి న్యాయవాది ఐదు సంవత్సరాలకు ఒకసారి బార్ కౌన్సిల్ ద్వారా సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ పొందాలని సూచించారు. ఇటీవల మారిన నూతన చట్టాలకి సంబందించిన క్రిమినల్ లా బుక్‌ని జూనియర్ న్యాయ వాదులకు ఆయన అందించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన్ని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజేల్లి రాందాస్, క్రీడా కార్యదర్శి బిగుర్ల శంకర్, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, బద్దం గంగాధర్, ఏలేటి




రామ్ రెడ్డి, కోటగిరి వెంకటస్వామి, దయ్యా రాజారాం, పోలకొండ దయాకర్ వర్మ, ఎలుముల రాంబాబు, పసునూరి సుదర్శన్, సురభి అశోక్, కట్కామ్ వేణు గోపాల్, నల్ల రాజేందర్, అలాల శంకర్, సత్యనారాయణ, చైతన్య, రమణ, సాగర్ తదితరులు ఉన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## - రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

ఈనెల 18వ తేదీన బహుజన ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, గొల్లపల్లి రామ గౌడ్ లు కోరారు. గురువారం పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తోందని గౌడ సోదరులు గ్రామ గ్రామాన ముందుండి బహుజన సోదరులను ఆహ్వానిస్తూ అందరూ కలిసి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఆనందంగా నిర్వహించాలని అన్నారు.ఆయన బహుజనుల కోసం చేసిన సేవలను కొనియాడారు .చాలా గ్రామాల్లో పాపన్న గౌడ్ విగ్రహాలు ఉన్నాయని లేనిచోట్ల ఆయన ఫోటోకు పూల మాలలు వేసి వేడుకలను నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



రోజురోజు కురుస్తున్న వర్షాల దృశ్య నదీ పరీవాహక ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామ నది పరివాహ ప్రాంతాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. గతంలో వరద బీభత్సంతో ఇబ్బందులు పడ్డ విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పుడు అధిక వర్షాల దృశ్య ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు నది ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, నది పరివాహ ప్రాంతాల వైపు చేపలు పట్టడానికి కానీ, గొర్లు, మేకలు, పశువుల మేతకు వెళ్లకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో సలీం, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# నూతన నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) ఏరియా ఆసుపత్రి ఆర్జీ 1 ఫిట్ సెక్రటరీగా అడప కుమారస్వామి నియమితులయ్యారు. యూనియన్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు కె.సదానందం ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ చేతుల మీదుగా అడప కుమారస్వామికి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తనను నియమించిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు, ఆర్జీ 1 ఉపాధ్యక్షులు కె.సదానందంకు కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు.



# అక్రమ మొరం రవాణా నియంత్రణకు పిర్యాదు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణ శివారులోని వెంకటరావుపేట గ్రామంలో ఉన్న గుండు గుట్ట నుంచి కొంతమంది వ్యక్తులు గ్రూపులుగా ఏర్పడి సుమారు నాలుగు జెసిబి లతో నిత్యం మొరం అక్రమ రవాణా చేస్తున్నారని,ఇట్టి అక్రమ మొరం రవాణా నియంత్రణకు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో పలువురు రైతులు తహసీల్దార్ నీత కు గురువారం పిర్యాదు చేసారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్రమ మొరం త్రవ్వకాల వల్ల గుట్ట ప్రాంతంలో నిత్యం రైతులు ఇదే రహదారిపై వెళ్లాలంటే భయంతో వెళ్ళవలసి వస్తుందని,ట్రాక్టర్ లు మితిమీరిన స్పీడుతో లైసెన్సులు లేని డ్రైవర్లతో ట్రాక్టర్లు నడుపుతూ మా యొక్క రోడ్లని, పంట పొలాలను నష్టం చేస్తున్నారని,దయచేసి అక్రమ రవాణా అరికట్టి మా యొక్క రోడ్లను కాపాడాలని, అలాగే భూగర్భ వనరులను అనగా గుట్టలను చెట్లను కాపాడాలని తహసీల్దార్‌కు విన్నవించారు.ఈకార్యక్రమంలో స్థానిక రైతులు ఆకుల నరేష్,గాజ రాజన్న, ఏఎంసీ డైరెక్టర్ సంగు గంగాధర్, ఓజ్జల లింబాద్రి, సుతారి బాలరాజ్, అరిగెల రెడ్డి, అరిగెలలక్ష్మణ్, ఓజ్జల శ్రీనివాస్, జెట్టి శ్రీనివాస్, జింగిటి పెద్ద వెంకటి, అరిగేలా రాజశేఖర్, సుతారి బుచ్చిరాజు, కురుమ సాయన్న పాల్గొన్నారు.

# మున్నూరుకాపు జిల్లా కార్యవర్గ సభ్యుడికి ఘన సన్మానం

మెట్‌పల్లి టౌన్ ప్రభాత వార్త:

మున్నూరుకాపు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన రాడే శ్రీనివాస్ ను టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావ్ గురువారం అయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాలువాతో సత్కరించారు.అనంతరం అయన మాట్లాడుతూ ఇంకా మరెన్నో గొప్ప గొప్ప పదవులు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కూన గోవర్ధన్,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబుద్దీన్ పాషా,మెహబూబ్ ఖాన్,సల్ల సునీల్,బైండ్ల శ్రీకాంత్,భుక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి

### -ఎంపీడీవో సలీం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సలీం గ్రామస్థాయి అధికారులకు సూచించారు. మండలంలోని గోధూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా గ్రామాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సలీం పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పర్యవేక్షి ంచి త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి లకి తెలిపారు. అలాగే ఉపాధి హామీ కూలీల సమస్యలను తెలుసుకోని వారికి పని డబ్బులు సక్రమంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్, కార్యదర్శులకు సూచించారు. తిమ్మాపూర్ తండా గ్రామ పంచాయతీ లో సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై బెల్ట్ ఐడికార్డుల పంపిణీ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల విద్యార్థులకు వర్షకొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి వెంకట్ సతీమణి పొనకంటి శైలజ 15వేల రూపాయల ఖర్చుతో విద్యార్థులకు టై బెల్టు ఐడి కార్డులను గురువారం అందజేశారు. కాగా వారిని రెండు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్, రాజేందర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తరఫున ధన్యవాదాలు తెలియజేసి అభినందించారు. అలాగే తిమ్మాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుర్రాల విజయలక్ష్మి ౹ సొంత ఖర్చులతో విద్యార్థులకు ఐడి కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, నరేష్, రమేష్, రజిత, నవత, ప్రవళిక పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేలా చర్యలు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త



జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేవిదంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నేషనల్ స్కాలర్ షిప్ స్కీమ్ క్రింద బీడీ కార్మికుల పిల్లలకి అందించే ఉపకార వేతనాల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ కేంద్ర కార్మిక శాఖ ద్వారా బీడీ కార్మికులు, లైమ్ స్టోన్ , డోలో మైట్ ఖనిజాల కార్మికులు, మైకా మైనింగ్ కార్మికులు, ఐరన్ ఓర్ , క్రోమ్ ఓర్ మైనింగ్ కార్మికులు, సినీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సిరిసిల్ల జిల్లా పరిధిలో బీడీ కార్మికుల పిల్లలందరికీ ఉపకార వేతనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 6 నెలల పాటు బీడీ కార్మికులుగా పని చేసిన వారు, వార్షిక ఆదాయం 1,20,000 లోపు ఉన్న వారు ఈ పథకానికి అర్హులుగా ఉంటారని అన్నారు. నేషనల్ స్కాలర్ షిప్ క్రింద 1 నుంచి 4వ తరగతి చదివే పిల్లలకు వెయ్యి రూపాయలు, 5 నుంచి 8వ తరగతి చదివే పిల్లలకు 1500, 9 నుంచి 10వ తరగతి చదివే పిల్లలకు 2 వేల రూపాయలు, ఇంటర్ పిల్లలకు 3 వేల రూపాయలు, డిగ్రీ, పిజి డిప్లమా కోర్సుల చదివే పిల్లలకు 6 వేల రూపాయలు, ఐటిఐ పాలిటెక్నిక్ చదివే పిల్లలకు 8 వేల రూపాయలు, ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సులు చేసే పిల్లలకు 25 వేల రూపాయల ఉపకార వేతనం అందుతుందని అన్నారు. 1 నుంచి 10వ తరగతీ వరకు చదివే విద్యార్థులు ఆగస్టు 31 లోపు,ఇంటర్ పై చదువు చదివి విద్యార్థులు అక్టోబర్ 31 లోపు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలందరూ ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తులు ఆగస్టు 31 లోపు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్హత గల బీడీ కార్మికుల పిల్లలందరూ జాతీయ స్కాలర్షిప్ కోర్ట్ నందు దరఖాస్తుల చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో కేంద్ర ఉప సంక్షేమ కమిషనర్ సాగర్ ప్రధాన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్లు కేంద్ర సంక్షేమ ఆసుపత్రి డా మహేందేర్, డా మధుకర్, డా వెంకటేష్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్ ,జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్ , అదనాపు డిఆర్డిఏ శ్రీనివాస్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారుల దాడులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలంలోని పొత్తూరులో ఉన్న ఎరువుల దుకాణాలపై గురు వారం ఎన్ ఫోర్స్ మెంట్ మరియు విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు.ఒకే సారి గ్రామంలోని శ్రీరామ ఫెర్టిలైజర్ ఫెస్టీసీడ్స్,చంద్రశేఖర్ ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టీసీడ్స్, శ్రీనివాస, రాజరాజేశ్వర దుకాణాలలో తనీఖీలు చేపట్టారు.ఓ వైపు మండలంలో తీవ్రంగా యూరియా కొరత ఏర్పడుతుందని,రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో అధికారులు మెరుపు దాడి చేయడం ఆందోళన కలిగిస్తుంది.గ్రామంలో డీసీఎంఎస్ గోదాంలను కూడా క్షున్నంగా తనీఖీ చేశారు. ప్రైవేటు డీలర్లకు సంభంధించిన గోదాంలలో, షాపులలో రోజువారి కి సంబంధించిన స్టాక్ కు భిన్నంగా ఉన్నట్లు గుర్తించారు. అదే విధంగా అక్రమంగా నిల్వ ఉంచిన రూ.19లక్షల71 వేల 514 విలువ గల స్టాక్ మొత్తాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.రైతులకు అండగా నిలవాల్సిన సమయంలో ఎరువుల బస్తాలను ఎక్కువ మొత్తంలో రేటుకు అమ్ముతున్నారనే ఫిర్యాదులు పెద్ద ఎత్తున వచ్చినట్లు వారు తెలిపారు. ఎవరైన అక్రమంగా ఎరువులు దాచిన,ఎక్కువ ధరలకు అమ్మిన,కాలం చెల్లిన మందులను విక్రయించిన వారిపై కఠిన



చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ తహసీల్దార్ దినేష్,చంద్రారెడ్డి, ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ లు అనిల్ కుమార్,వరుణ్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి ఎం సురేష్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కే కే మహేందర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలో యూరియా కొరత లేదని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత ఉన్నట్లు అధికారం కోల్పోయిన రాజకీయ పార్టీ నాయకులు కృత్రిమ ధర్నాలు నిర్వహిస్తూ రైతులను భయాందోళనలకు గురి చేస్తున్నారని అన్నారు. రైతులకు యూరియా సమస్య ఉన్నట్లయితే కలెక్టర్ , సంబంధిత వ్యవసాయ అధికారుల దృష్టికి రైతులు తీసుకురావాలన్నారు. యూరియా సప్లై కేంద్ర ప్రభుత్వం దేనని అన్నారు. జిల్లాకు 22 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే 13500 మెట్రిక్ టన్నుల యూరియా ప్రాథమిక సంఘాలు, వ్యవసాయ అధికారులు, మహిళా సంఘాల ద్వారా రైతులకు అందజేయడం జరిగిందన్నారు. జిల్లాకు 500 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని




తెలిపారు. రైతు రుణమాఫీ రైతు భరోసా బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందన్నారు. రాహుల్ గాంధీ జూడో యాత్రలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ నినాదంతో పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. యూరియా కొరత ఉందని అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ , కనిమేని చక్రధర్ రెడ్డి, వైద్య శివప్రసాద్ , గడ్డం నరసయ్య. ఎల్లె లక్ష్మీ మ్మనారాయణ, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కామిని వనిత, కల్లూరి చందన, ఆడెపు చంద్రకళ , కుడిక్యాల రవికుమార్, ఆడెపు ప్రభాకర్, రెడ్డి నాయక్ , కమలాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు

# దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చింది

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏఐసీసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా గాంధీ చౌక్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, సోనియా గాంధీ ఆధ్వర్యంలో బిజెపి ప్రజల ఓట్లను కొల్లగొడుతూ గెలుస్తున్నటువంటి స్థితిగతులను కళ్ళకు గట్టినట్లు వీడియో రూపంలో ప్రజలకు చూపించడం జరిగిందన్నారు . వీడియో చూసిన ప్రజల మనసుల్లో బిజెపి ఏ విధంగా ఓట్లు కొల్లగొడుతుంధో స్పష్టంగా అర్ధం అయ్యిందని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేయడాన్ని చూసి బిజెపి ప్రభుత్వం బయటపడిందన్నారు.. బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుకులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం తప్పుపడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ పిసిసి పిలుపుమేరకు దేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ఓటు చోర్ గద్దె చోడ్ నినాదంతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఓట్ల దొంగతనాన్ని కళ్లకు కట్టినట్టు చెప్పడం జరిగిందన్నారు.




# విద్యార్థులకు మాజీ సర్పంచ్ చేయూత

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని కందికట్కూరు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కు మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్ విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి 30 ప్లేట్లను గురువారం అందించారు.అంతే కాకుండా విద్యార్థుల ఆటల పోటీలకు సంబంధించి 2 వేల విలువైన బహుమతులు వితరణ చేశారు.అదేవిధంగా కరీంనగర్ నారాయణ ఫౌండేషన్ వారు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత ఐడి కార్డులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు,నారాయణ ఫౌండేషన్ బాధ్యులు ప్రదీప్, అంగన్ వాడి టీచర్ లక్ష్మి మ్మ, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల వితరణ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని గాలిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల198990 బ్యాచుకు చెందిన పూర్వ విద్యార్థులు ఆయా పాఠశాలల విద్యార్థుల కు గురువారం ఉచితంగా టై బెల్టులు అందించారు.గాలిపెల్లి జవారిపేట,పత్తికుంటపల్లి ప్రాథమిక పాఠశాలల మరియు పారువెల్ల ప్రాథమి కోన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు పూర్వ విద్యార్థులు సుధాకర్,రవీందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,రాములు,బాలయ్య, మాధవ రెడ్డి,రాజి రెడ్డి, కరుణ,దేవరాములు,ప్రదీప్ పాల్గొన్నారు

# ఘనంగా తీజ్ ఉత్సవాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తీజ్ ఉత్సవాలు గంభీరావుపేట మండలం లింగన్నపేట గిరిజన తండాలో గురువారం సాయంత్రం ఘనంగా జరిగాయి. మొలకెత్తిన నారుతో తాండాకు చెందిన పలువురు మహిళలు తరలివెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తీజ్ ఉత్సవాలను పురస్కరించుకుని బంజారా మహిళల సాంప్రదాయ నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో పలువురు బంజారా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి



**వరదల్లో ప్రాణ నష్టం సంభవించకుండా పట్టిష్ట చర్యలు**

**వరద ప్రాంతాల్లో పోలీస్ సహాయ సహకారాలు తీసుకోవాలి**

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారి నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, యూరియా నిల్వల పై సీఎస్ కే. రామ కృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ , అదనపు కలెక్టర్ తో బిఎస్ లత తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా కోటి రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చేస్తామని అన్నారు.వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని అన్నారు. సిఎస్ కే.రామ కృష్ణా రావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు, దక్షి ణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందని అన్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని అన్నారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా అధికారులు పనిచేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల సమీపంలో గల రోడ్లు, కల్వర్టు , వంతెనలను మూసి వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కొన్ని కాలనీ లలో ఇండ్లకు నీళ్లు వచ్చే అవకాశం ఉందని, అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని అన్నారు.రాష్ట్రంలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం పెరుగుతుందని, రైతులకు అవసరమైన యూరియా నిల్వలు అందుబాటులో పెట్టాలని, ఎక్కడ ఎటువంటి లోటు పాట్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, నీటిపారుదల శాఖ వైద్య ఆరోగ్యశాఖ వ్యవసాయ శాఖ డిపిఓ మదన్ మోహన్ ఆర్ అండ్ బి శ్రీనివాస్ అధికారి మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలని

### మాజీ మంత్రికి వినతి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



ఇళ్ల మధ్య సెల్ టవర్ నిర్మాణం నిలిపివేసెలా కృషి చేయాలని గురువారం కాలనీ వాసులు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 7 వ వార్డులో ఇళ్ల మధ్య సెల్ టవర్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని, రేడియేషన్ ప్రభావంతో ఆరోగ్యం దెబ్బ తింటుందని, సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేసేలా కృషి చేయాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కి తెలిపారు. ట్రాయ్ నిబంధనలను ఉల్లంఘిస్తూ సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నారని జీవన్ రెడ్డి విన్నవించుకున్నారు.సానుకూలంగా స్పందించిన మంత్రి జీవన్ రెడ్డి ట్రాయ్ నిబంధనలను విరుద్ధంగా ఏర్పాటు చేసే సెల్ టవర్ నిర్మాణం నిలిపివేసేలా అధికారులకు లేఖ రాస్తానన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సెల్ టవర్ నిర్మాణం పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

## రేపు బీర్‌పూర్ శ్రీ పెద్దగుట్ట ఉగ్ర నరసింహ స్వామి వరద పాశం కార్యక్రమం

**-సంవత్సరానికి ఒకసారి దర్శనమిచ్చే ఉగ్ర నరసింహుడు**

**బీర్ పూర్ ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్న పెద్ద గుట్ట లో 16వ తేదీ శనివారం రోజున వరద పాశం కార్య క్రమం ఘనంగా నిర్వహించబోతున్నట్టు ఆలయ పూజారులు తెలిపారు. శ్రావణమాసంలో ప్రతి సంవత్స రానికి ఒకసారి మాత్రమే దర్శనం మరియు అభిషేకం వరద పాశం నిర్వహించే శ్రీ బీర్పూర్ పెద్దగుట్ట ఉగ్ర నరసింహ స్వామి దర్శనం ఈ సంవత్స రం శనివారం రోజున కలదని తెలిపారు. వరద పాశం కార్యక్రమం చూడటానికి కన్నుల పండుగగా కనువింపుగా ప్రకృతి సోయగాల నడుమ వర్ణించడానికి వీలుకాని సుందర దృశ్యంగా కనువిందు చేస్తుందని కనుల పండుగగా జరిగే వరదా పాశం కార్యక్రమం చూడటం మహాభాగ్యం అని పూజారులు తెలిపారు. కాలినడకన శ్రీ పెద్దగుట్ట పైకి



నడుస్తూ ఉంటే చుట్టూరా ప్రకృతి అందాలు పక్షుల కిలకిలలు పెద్ద పెద్ద బండ రాళ్ల నడుమ అద్భుతమైన విహార యాత్ర అనుభూతి కలుగుతుందని తెలుపుతున్నారు. గుట్టపైన స్వామి వారు మొట్ట మొదలు నిలిచిన పాదముద్రలు స్వామివారి రూపం స్వామి వారి కోనేరు పెద్దగుట్ట పైనుండి చూడగా గుట్ట కింది చుట్టూరా పరిసరాల కనువింపు కొలువగా చాలా అద్భుతంగా ఉంటుందని ఈ అద్భుత అవకాశం చాలా అరుదుగా దొరుకుతుందని చుట్టూరా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగిం చుకొని వరద పాశం కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అధికారులు,అర్చకులు తెలుపుతున్నారు.

## కృష్ణుడు ధర్మానికి, న్యాయానికి ప్రతీక

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**




కృష్ణుడు ధర్మానికి, న్యాయానికి ప్రతిక, ఎక్కడ కృష్ణుడు కొలువబడతాడో అక్కడ ధర్మం న్యాయం బతికి ఉంటాయని ప్రిన్సిపల్ స్వప్న అన్నారు. గురువారం నాడు జగిత్యాల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో పలువురు విద్యార్థులు కృష్ణుడు వేషధారణ అలంకరించుకొని విద్యార్థినిలు గోపికమ్మల లాగ తయారై పలువురిని ఆకట్టుకున్నారు. తదనంతరం పలువురు విద్యార్థులతో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి సంఘాల ఏర్పాటుపై శిక్షణ తరగతులు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయం లో గురువారం రోజున వి.ఓ. ఏ లకు గ్రామ సమాఖ్య అధ్యక్షులు సభ్యులకు మహిళా శక్తి నూతన సంఘాల ఏర్పాటు పై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందిమహిళా శక్తి కార్యక్రమం లో భ్నాగగా సంఘాలలో లేని మహిళలను గుర్తించి స్వశక్తి సంఘాలలో చేర్పించాలని ఇందులో నాలుగు రకాల సంఘాలు అనగా 18సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వారి తో సాధారణ సంఘాలు 60యేండ్లు దాటిన వృద్ధ మహిళలతో సంఘాలు దివ్యాంగుల తో సంఘాలు 15సంవత్సరాల నుండి 18సంవత్సరాలలోపు కిషోర బాలికలతో ఇలా నాలుగు రకాల సంఘాలు చేయాలనీ ఇందుకోసం వి.ఓ.ఏ లు ఇంట్నిటీ సర్వే చేసి కొత్త సంఘాలు ఈ నెల 30వ తేది లోపు పూర్తి చేయాలనీ శిక్షణ ఇచ్చారు ఈ శిక్షణ తరగతులకు జిల్లా ఐబీ,బి. ఎల్ ఎపియం వి. గంగాధర్ మండల ఎపియం టీ. రాజయ్య స్త్రీనిది ఆర్. యం. రామ్ నారాయణ జిల్లా



ఫామ్ ఎపియం షేక్ అహ్మద్ హుస్సేన్ సి. సి. లు గంగారాం రవీందర్ మరియా సాగర్ శ్రీనివాస్ రూరల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు. సత్తవ్వ అర్బన్ అధ్యక్షురాలు దేశవేని భవాని సిబ్బంది పద్మ సురేందర్ అశోక్ అన్ని గ్రామల గ్రామ సమాఖ్య సభ్యులు వి. ఓ. ఏ. లు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా అనుమల్ల కృష్ణ హరి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా జగిత్యాల పట్టణానికి చెందిన అనుమల్ల కృష్ణ హరి మూడవసారి ఎన్నికై నారు.ఈ సందర్భం కృష్ణ హరి మాట్లాడుతూ ఉపాధ్యక్షుడిగా ఎన్నికకు సహకరించి నటువంటి ఎంపీ అరవింద్ , పైడిపల్లి సత్యనారాయణ రావు,జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు కి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణ 41 వార్డుకు చెందిన గుండారపు గంగారం మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరా మర్శించారు. ఎమ్మెల్యే వెంట నాయ కులు గిరి నాగభూషణం కప్పల శ్రీకాంత్ పెద్దింటి రాజు పంబల రాము మల్లేష్ తది తరులు ఉ న్నారు



## నూతన కానిస్టేబుళ్లకు టెక్నాలజీపై శిక్షణ ముగింపు : ప్రశంసా పత్రాల అందజేత

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు టెక్నాలజీ వినియోగంపై దశలవారీగా శిక్షణ తరగతులు నిర్వహించినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. గురువారం రెండవబ్యాచ్ శిక్షణ ముగించినట్లు ఆయన తెలిపారు. కమిషనరేట్ కేంద్రంలోని ఐటీ కోర్ కార్యాలయంలో పోలీసులు ఉపయోగించే వివిధ సాఫ్ట్‌వేర్‌లు, అప్లికేషన్లు, మరియు సాంకేతిక పరిజ్ఞానంపై ఈ శిక్షణ కొనసాగిందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,కమిషనరేట్ వ్యాప్తంగా నూతన




కానిస్టేబుళ్లకు ప్రాథమిక శిక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైనసేవలు అందించడానికి టెక్నాలజీపై పట్టు సాధించేలా ఈ ప్రత్యేక శిక్షణ అందించామని చెప్పారు. ఈ శిక్షణలో భాగంగా పిటిషన్ డ్రాఫ్టింగ్ నుండి ఛార్జిషీట్ దాఖలు వరకు గల విధానాలు, సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ లో ఈసమన్ల జారీఅమలు టీఎస్ కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈసాక్ష్యం, టెక్డాటం, ఐరాడ్ దర్పణ్ సీఈఐఆర్ , సైబర్ క్రైమ్‌లో ఆర్థిక మరియు ఆర్థికేతర నేరాల గురించి, సీడీఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ మరియు అప్లికేషన్లపై సమగ్ర శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు.నేరాల ఛేదనలో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీలు జి. విజయకుమార్, వేణుగోపాల్, ఇన్‌స్పెక్టర్ తిరుపతి, సరిలాల్, శ్రీనివాస్ , వెంకటేష్ ,శ్రీనివాస్,తిరుమల్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థలాల పరిశీలన

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ సిటీలో మూడు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎన్ పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రమేష్ బాబు పరిశీలించారు. గురువారం నగరంలోని ఆర్ అండ్ బి ఎస్.ఇ కార్యాలయ ప్రాంగణం, జిల్లా పశు వైద్యశాల, మహాత్మా జ్యోతిబాపూలే మైదానం, జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణ, కలెక్టరేట్ ప్రాంగణం, ఆటోనగర్ తదితర ప్రాంతాలను పరిశీలించారు.నగరంలో ఇప్పుడు ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్లపై ఓవర్ లోడ్ ను తగ్గించేందుకు కొత్తగా మూడు సబ్ స్టేషన్లు నిర్మించనున్నారు..అందులో ఒకటి ఇండోర్ సబ్ స్టేషన్ కాగా మరో రెండు ఓపెన్ సబ్ స్టేషన్లు. పరిశీలించిన స్థలాల్లో మూడు అనువైన ప్రాంతాలను ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డిఈ రాజం,ఈఈ శ్రీనివాస్, ఏడిఈలు అంజయ్య,శ్రీనివాస్ లావణ్య, తహసిల్దార్ నరేందర్ లు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ముందస్తు కృష్ణాష్టమి ఉత్సవాలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:




కృష్ణుని లీలలు చాలా మహిమాన్వితమైనవని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లి అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల, వావిలాలపల్లి అల్ఫోర్స్ టైని టాట్స్, అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్, కిసాన్ నగర్ లో అల్ఫోర్స్ హై స్కూల్, భగత్ నగర్ లో అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్,మంకమ్మతోటలో గల అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో వేడుకగా నిర్వహించినటువంటి ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.దేశంలోనే కాకుండా ప్రపంచంలో ఈ పండుగను వేడుకగా జరుపుకుంటారని చెప్పారు. కృష్ణుని చరిత్ర చాలా విశిష్టమైనదని,ధర్మము గురించి తెలిపినటువంటి విషయాలు ఆలోచింప చేస్తాయని చెప్పారు. కృష్ణాష్టమిని గోకులాష్టమి జన్మాష్టమని కూడా పిలుస్తారని, శ్రావణ మాసం కృష్ణపక్షంలోని 8వ రోజున వేడుకలను చాలావైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని చెప్పారు.కార్యక్రమంలో భాగంగా 25 మంది విద్యార్థులు రాధా గోపిక వేషధారణలో పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్యంగా గోవర్ధన గొప్పతనం నాటిక ఆలోచింపజేసిందన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి, సీడ్స్‌మెన్ అసోసియేషన్

మానకొండూరు, ప్రభాతవార్త:



సెప్టెంబర్ మాసంలో నిర్వహించనున్న సీడ్స్ మెన్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించుటకు మానకొండూర్ శాసనసభ్యులు,జిల్లా కాంగ్రెస్అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో సీడ్స్ మెన్ అసోసియేషన్ సభ్యులు గురువారం జుబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సీడ్స్ మెన్ అసోసియేషన్ ఆహ్వానాన్ని మన్నించి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈకార్యక్రమములో సీడ్స్ మెన్ అసోసియేషన్ అధ్యక్షులు జీఎన్‌వి రామకృష్ణ,ఉపాధ్యక్షులు ఎస్ రమేష్‌రెడ్డి,కార్యదర్శి ఎ. రఘు వాసు, కోశాధికారి వి శ్రీనివాస్, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్. రామిడి తిరుమల్‌రెడ్డి , డైరెక్టర్ రామిడి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## రామకృష్ణ కాలనీలో తిరంగా ర్యాలీ

### ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయండి

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

తిమ్మాపూర్, ప్రభాతవార్త:




తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా తిమ్మాపూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో గురువారం రామకృష్ణ కాలనీలోని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టి, ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం తిరంగా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుమాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయానికి ప్రతీకగా పంద్రాగస్టు వేడుకలు నిర్వహించుకొని , ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సూచన మేరకు ప్రజలతో కలిసి తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలని, దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా ప్రోగ్రాములు నిర్వహిస్తూ , దేశ సమైక్యత సమగ్రతకోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ విజయం దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే సింధూర్ ఆపరేషన్ , భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వెరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే ఆపరేషన్ సింధూర్ పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, ఆగస్టు 15న ఆ దిశగా కార్యక్రమాలను చేపడుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. పార్టీ ఆధ్వర్యంలో తిరంగా ప్రోగ్రాములు చేపట్టాలని సూచించిన నేపథ్యంలో ఆగస్టు 15 న నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు.ముఖ్యంగా పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,మాజీజెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, మండల బాధ్యులు బుర్ర శ్రీనివాస్,బండి సాగర్, కోతి రాజు,చింతం లక్ష్మణ్,కసాడి సంపత్,కామెర వెంకటేష్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, ఇనుకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ఇబ్బందులు

### రంగపేట సొసైటీ ఎదుట రాత్రి వేళలో బారులు తీరిన రైతులు

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రంగపేట గ్రామ సొసైటీ ఎదుట గురువారం రాత్రి యూరియా కోసం రైతులు, మహిళలు బారులు తీరారు. ఊటూరు ప్రాథమిక సహకార సంఘం పరిధి రంగపేట గ్రామంలో సుమారు రాత్రి 7 గంటల సమయంలో యూరియా బస్తాల లోడు గ్రామంలోకి రావడంతో గ్రామ రైతులు, మహిళలు యూరియా కోసం పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు పట్టుకొని సొసైటీ ఎదుట లైన్ లో నిలబడితే సరిపడే యూరియా బస్తాలు అందించడం లేదని రైతులు ఆందోళన చేపట్టారు. గ్రామానికి 200 బస్తాలు మాత్రమే వచ్చాయని, యూరయా బస్తాల కోసం సుమారు 350 మంది రైతులు సొసైటీ ఎదుట క్యూలో నిలబడ్డారు. యూరియా సరిపోకపోవడంతో రైతన్నలు వెనుతిరిగి వెళ్లారు. రైతులకు సరిపడే యూరియా బస్తాలను అందించాలని ,రైతుల సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధులు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టి, రైతులకు యూరియా అందుబాటులో ఉండే విధంగా చూడాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

## పారమితలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ పారమిత విద్యాసంస్థల్లో కృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా గురువారం జరిపారు.చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ ఈ జన్మాష్టమి నుండి ఒత్తిళ్లు,చింతలన్ని తొలగి ప్రేమ, శాంతి,ఆనందాన్ని ప్రసాదించాలని,గీతను అనుసరించి ఫలితాన్ని ఆశించకుండా ఏకాగ్రతతో ఇష్టపడి పని చేయాలన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత,రాకేశ్, వి.యు.ఎం.ప్రసాద్, టి.యస్.వి. రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్,బాలాజీ, కవిత ప్రసాద్, గోపీకృష్ణ,ఎం.శ్రీకర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండల మాజీ వైస్ ఎంపీపీ, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకవరం మఠం భవాని శివప్రసాద్ దంపతుల కుమారుడు సాయి వివాహం బుధవారం రోజున జరుగగా గురువారం రోజున వారి స్వగృహానికి విచ్చేసిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ నూతన వధూవరులను కలిసి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన చెరుకు సుధాకర్ కుమారుడు హరీష్ వర్షిని దంపతులకు కూడా శుభాకాంక్షలు తెలిపి వారిని ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, నాయకులు ముక్కెర రసదానందం ఉన్నారు.

# హుజురాబాద్‌లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల పండుగ

మా ఇంటికి రండి.. మా ఇంటికి రండి.. ఊరురా ప్రణవ్‌కు పిలుపు.

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

రెక్కాడితే కానీ, డొక్కాడని నిరుపేద ప్రజలకు పాతిక సంవత్సరాలుగా నిల్వ నీడలేక సాధారణమైన జీవనంలో, పెంకుటిళ్లల్లో, రేకుల షెడ్లల్లో, పూరిగుడిసెల్లో జీవనం గడిపిన పేద ప్రజలకు ఒక్కసారిగా ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కావడంతో కరీంనగర్ జిల్లా నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్, ఇల్లందకుంట మండలాల పరిధిలో ఇండ్లు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆగమేఘాల మీద అనేక గ్రామాలలో ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడంతో, అసలే శ్రావణ మాసం అందులో శుభముహూర్తాలు ఉండడంతో ఉత్సాహంతో ఇళ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు గృహప్రవేశాల చేసుకుంటున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా ఉండి, నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి 4-5 నెలల క్రితం భూమిపూజ చేసి కొబ్బరికాయ కొట్టిన ప్రణవ్‌బాబును గ్రామాలలోని ప్రజలు మర్చిపోకుండా.. అయ్యా మా ఇంటికి రండి.. అయ్యా మా ఇంటికి రండి మేము ఇళ్లు పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు చేసుకుంటున్నాం. మీ చేత కొబ్బరికాయ కొట్టి పోండి అంటూ కాంగ్రెస్ నేత ఇంటికి ప్రజలు బారులు తీరడంతో గురువారం పంచమితిథి శుభముహూర్తం కావడంతో ఒడితల ప్రణవ్ వీణవంక మండలంలో శ్రీరాములపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుడు దేవినూరి రాజేందర్ గృహప్రవేశ కార్యక్రమానికి ఒడితల ప్రణవ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. శుభముహూర్తంలో పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి ఆ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు గృహప్రవేశ సమయంలో ఒకింతగా భావోద్వేగానికి లోనయ్యారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తమ చిరకాల కోరిక నెరవేరిందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలకు కట్టుబడి యడాదిలోనే ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం కృషిచేసిందన్నారు. పేదల ఇండ్ల నిర్మాణం త్వరితగతిన కావడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణకు ఒడితల ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఇష్టంతో కష్టపడి ప్రభుత్వ సహకారంతో సకాలంలో నిర్మించుకున్న ఇండ్ల గృహప్రవేశాలకు రావడం..



తన సొంతింటికి వచ్చిన అనుభూతి కలుగుతుందని, తనకు ఆనందంగా ఉందని ప్రణవ్ అన్నారు. మంజూరైన ఇండ్లు దాదాపుగా పూర్తికావస్తున్నాయని, 10ఏళ్లలో నియోజకవర్గంలో ఒక్క ఇండ్లు కూడా నిర్మించలేని బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఆస్వాధించాలన్నారు. ఇది ప్రజాప్రభుత్వమని, ప్రభుత్వం వచ్చిన వెంటనే నిధులు కేటాయించి, లబ్ధిదారులకు కేటాయించి, ముగ్గులు పోసి, గృహప్రవేశాలు జరుగుతున్నాయంటే.. ఇది నిజమైన చేతల ప్రభుత్వమని, 10 సంవత్సరాలు పాలించిన మాటల ప్రభుత్వం కాదని ఒడితల ప్రణవ్ ఎద్దెవ చేసారు. ఇందిరమ్మ ఇండ్లతో పాటు రానున్న రోజుల్లో డబుల్ బెడ్‌రూం ఇండ్లను కూడ అర్హులైన పేదలకు మంజూరు చేస్తామని, వాటి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ప్రణవ్ తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లతో పాటు అదనంగా మరో వెయ్యి ఇండ్లు గుంట భూమిలేని నిరుపేదలకు మంజూరు చేస్తామని ఆయన అన్నారు. రేషన్‌కార్డులు సన్నబియ్యం, మహిళలకు ఉచిత రవాణ సౌకర్యం, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రుణమాఫీ, చేసి చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆధారించి, ఆశీర్వదించాలని ఒడితల ప్రణవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రభగవాన్‌రెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, సాహెబుహుస్సేన్, గూడెపు సారంగపాణి, శ్రీపాల్‌రెడ్డి, నల్ల కొండాల్‌రెడ్డి, కురిమిల్ల తిరుపతయ్యలతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశుభ్రత జీవన విధానంలో ఒక భాగంగా ఉండాలి



కమిషనర్ సమ్మయ్య

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

పరిశుభ్రత అనేది జీవన విధానంలో ఒక భాగంగా ఉండాలని, అప్పుడే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో స్వచ్ఛ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో మనం అనుసరించాల్సిన వ్యూహాలు, స్వచ్ఛ హుజురాబాద్ లో మన పాత్ర అనే అంశంపై వ్యాస రచన పోటీలు జరిగాయి. అనంతరం బాలికల పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ... సమాజాన్ని, సమాజంలో నివసించే ప్రజల ఆర్యోగ్యం పై ఎంతో ప్రభావాన్ని చూపే స్వచ్ఛ పరిరక్షణ ఉద్యమం సమాజానికి మేలుకొలుపు లాంటిదని, మార్పు అనేది సమాజంలో సహజంగా రాదని, మార్పు ఒక్కరితో ప్రారంభమై ఒక ఉద్యమంలా మారుతుందని అన్నారు. మనం నివసించే మన ప్రాంతాలు పరిశుభ్రంగా లేకపోతే క్రిమి కీటకాల వల్ల వ్యాధులు ప్రబలి అనారోగ్యం బారిన పడతారని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన ఉండాలని, 100 రోజుల స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థుల్లో పరిశుభ్రత పట్ల అవగాహన పెరగడానికి వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పిల్లల్లో పరిశుభ్రత పట్ల అవగాహన పెంచి ఉద్దేశంతో గతంలో స్వచ్ఛ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛత మన జీవితంలో ఒక భాగం కావాలని, తద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. పరిశుభ్రత ఉద్యమం మన ఇంటి నుంచి మొదలు కావాలని, మన ఇంట్లో ఉండే తడి చెత్త, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ కార్మికులకు అందజేయాలని అన్నారు. అనంతరం ఎంఈఓ బి. శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు బి. తిరుమల లు మాట్లాడుతూ... మానవుల అనేక చర్యల వల్ల పర్యావరణం కలుషితమవుతుందని, తద్వారా వాతావరణ సమతుల్యత దెబ్బతిని, వాతావరణంలో అనేక మార్పులు వస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణంలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్క నాటి వాటిని సంరక్షిస్తే కుటుంబం, సమాజ పచ్చదనానికి బాటలు వేసినట్లు అవుతుందని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, ట్రస్మా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాయకులు రవీందర్ రెడ్డి, కోటేశ్వరరావు, కిరణ్ కుమార్, రాజ్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, స్వామి రావు, సంజీవ్, మారుతి, పాల్గొన్నారు.

# ప్రణవ్ బాబు జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వాములకు భిక్ష

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం దేశిని కోటి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న స్వాములకు భిక్ష పెట్టడం జరిగింది. నేడు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేశిని కోటి మాట్లాడుతూ వొడితల ప్రణవ్ బాబు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికి నిరంతరం హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పట్టించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను నిరుపేద కుటుంబాలకు చేరేలా కృషి చేస్తూ నిరంతరం ప్రజల కోసం అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ దొంత రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, మాజీ కౌన్సిలర్ బొంగొని వీరన్న, పొనగంటి సారంగం, దేవస్థాన డైరెక్టర్ మర్రి రామిరెడ్డి, కుడాది తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకుడు పర్లపెల్లి నాగరాజ్, పంజాల అజయ్, దేవునూరి వినయ్, ఆరెల్లి సంపత్, మైస మహేందర్, వినయ్, శివ కృష్ణ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ ల పదవి కాలం పొడగింపు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఈ నెల 14తో సింగిల్ విండో చైర్మన్ ల పదవి కాలం ముగియనుండడంతో తిరిగి ఎన్నికలు నిర్వహించే వరకు ఆరు నెలలపాటు వారి పదవి కాలాన్ని పొడగిస్తూ ప్రభుత్వం జీవో ఆర్టీ నెంబర్ 386, ఆగస్టు 14న ఉత్తర్వులు ఇచ్చింది. సహకార సంఘాలకు 2020 లో ఎన్నికలు జరగగా వారి పదవి కాలం ఫిబ్రవరి 18 2025తో ముగిసింది. అప్పుడు ప్రభుత్వం ఆరు నెలల పాటు వారి పదవి కాలాన్ని పొడిగించింది. సహకార సంఘాల పాలక మండలి కోసం ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం ఉన్న పాలకవర్గాన్ని మరో ఆరు నెలల పాటు పొడగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో రాష్ట్రంలోని సింగిల్ విండో పాలకవర్గాలు మరో ఆరు నెలలు అధికారంలో ఉండనున్నారు.

## ఘనంగా బిజెపి తిరంగా యాత్ర

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

గురువారం హుజురాబాద్ పట్టణంలో ఆజాద్ క అమృత్ మహోత్స వంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో తిరంగా యాత్ర నిర్వహించారు. మోటార్ సైకిళ్ల పై జాతీయ పతాకాన్ని పట్టుకొని దేశ నాయకులను స్మరిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర సమరంలో పాల్గొన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుభ్రం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత జాతిని ఏకం చేసే జాతీయ జెండాను ప్రతి పౌరుడు ఇంటిపైన ఎగుర వేయాలని అన్నారు. ప్రతి పౌరుడు తమ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, నాయకులు రావుల వేణు, బొరగాల సారయ్య, కొలిపాక శ్రీనివాస్, నల్ల సుమన్, గంగిశెట్టి ప్రభాకర్, తిప్పబత్తిని రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ గర్ తిరంగా ర్యాలీ

వీణవంక, ప్రభాత వార్త:

దేశ వ్యాప్తంగా నిర్వహించే హర్ గర్ తిరంగా ర్యాలీ లో భాగంగా గురువారం వీణవంక మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా హర్ గర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీని వీణవంక పోలీస్ స్టేషన్ నుండి పాత పోలీసు స్టేషన్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79 సంవత్సరాల తర్వాత మువ్వన్నెల జెండా ఎగిరిందన్నారు. ఒకనాడు నిజాం సంస్థానంలో వందే మాతరం పాడాలంటే ప్రాణాలు గాలిలో కలిసి పోయేవని, అలాంటి నిరంకుశ చీకటి రోజులను చేదించుకొని భారత మాత ముద్దు బిడ్డలుగా స్వేచ్ఛ జెండా ఎగురవేస్తున్నామని అన్నారు. దీని కోసం లక్షల మంది తమ అమూల్యమైన జీవితాలను అంతం అర్పించారని అన్నారు. అంతే కాకుండా లక్షల మంది జైల్లో ఉండగా కోట్ల మంది భారతీయులు దాస్య శృంఖలను చేధించడానికి పోరాటం చేశారన్నారు. దేశ పురోగమనములో భాగంగా పంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భాషలు, సాంస్కృతిక ప్రాంతాలు వేరైనా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నేను భారతీయుని నా జెండా మూడు రంగుల జెండా అని గర్వంగా చెప్పుకొంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, జిల్లా నాయకులు పుప్పాల రఘు, గొట్టేముక్కుల సంపత్ రావు, మడుగూరి సమ్మిరెడ్డి, రాజు, ముత్యాల రవీందర్, దాసరి భాస్కర్, ఉడుత కుమార్, కొమ్మిడి శ్రీనివాస్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, వీరాస్వామితో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండండి

కమలాపూర్, ప్రభాత వార్త:

భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండండని ప్రజలకు ఎంపిడివో బాబు విజ్ఞప్తి చేశారు. గురువారం గోపాల్‌పూర్, బత్తివాని పల్లె మధ్యలో గల చిన్న వాగు పై గల వంతెనను మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు పరిశీలించారు. వంతెన వద్ద పేరుకుపోయిన గుర్రపు డెక్క కారణంగా నీరు సక్రమంగా వెళ్లడం లేదని, దీనివల్ల రైతుల పొలాలకు నీరు వెళ్లి పంట నష్టం జరుగుతుందని గమనించారు. వెంటనే ఇరిగేషన్ శాఖ వారికి మాట్లాడి గుర్రపు డెక్కను తొలగించి వంతెన కింద నుండి వాగులోని నీరు సక్రమంగా వెళ్లే విధంగా చూడాలని కోరారు. అదే సమయంలో వాతావరణ శాఖ వారు రానున్న 72 గంటల్లో భారీ స్థాయిలో వర్షాలు కురుస్తాయని హెచ్చరించారని కాబట్టి మండల పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరం ఉంటేనే బయటకు రావాలని సూచించారు. ముఖ్యంగా వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడటం ప్రమాదకరమని, విద్యుత్ స్తంభాల దగ్గర నిలబడటం, తాకడం చేయద్దని ప్రజలకు సూచించారు.



## మహిళా సంఘాలకు నిర్దేశిత లక్ష్యం ప్రకారం బ్యాంకు లింకేజ్ రుణాలు 100శాతం మంజూరు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
గ్రామీణాభివృద్ధి శాఖపై అధికారులతో రివ్యూ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



నిర్దేశిత లక్ష్యం ప్రకారం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ రుణాలు 100శాతం మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గ్రామీణాభివృద్ధి శాఖపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, సెర్ప్ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను 100శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు ఎన్‌పిఏ కాకుండా 100 శాతం రుణ చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో మహిళా సంఘాల సభ్యులు ఉంటే ఇంటి నిర్మాణానికి లక్ష రూపాయల రుణం అందించాలని, ఈ ప్రక్రియ ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆగస్టు 26న విదేశాలలో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో టామ్ కామ్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, దీనిని జిల్లాలోనే నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకునేలా మహిళా సంఘాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. న్యాక్ ద్వారా సినిమా రంగంలో సినిమా ఫోటోగ్రాఫీ, డబ్బింగ్ వాయిస్ ఓవర్, సౌండ్ రికార్డింగ్, నిర్మాణ రంగంలో ఫిట్టర్, ప్లంబర్, ఎలక్ట్రిషియన్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వీటికి ఆసక్తిగల యువతను గుర్తించి వారికి శిక్షణ అందించడం ద్వారా ఉపాధిఅవకాశాలను సృష్టించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు

జూలపల్లి, ప్రభాతవార్త:



స్టేట్ హైవే సాధన సమితి ఆధ్వర్యంలో గత సంవత్సరకాలంగా కాళేశ్వరం నుండి కామారెడ్డి వరకు జూలపల్లి మండలం మీదుగా స్టేట్ హైవే గా గుర్తించాలని సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టి జూలపల్లి మండలంలోని ప్రజల నుండి సంతకాల సేకరించి, మండల మాజీ ప్రజా ప్రతినిధుల లేఖలతో ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఎంపీలకు అందించడం జరిగింది. అందులో భాగంగా కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అట్టి లేఖకు స్పందించి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కి స్టేట్ హైవే ప్రాధాన్యతను వివరిస్తూ లేఖ వ్రాయడం జరిగింది. వారికి జూలపల్లి మండల ప్రజల తరఫున, స్టేట్ హైవే సాధన సమితి తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని స్టేట్ హైవే సాధన సమితి కన్వీనర్ మారం తిరుపతి యాదవ్ పత్రికా ముఖంగా తెలిపారు. రానున్న రోజులలో జూలపల్లి మండలం అభివృద్ధి చెందాలని దానికి స్టేట్ హైవే ఎంతో దోహద పడుతుందనే ఉద్దేశంతో స్టేట్ హైవేగా జూలపల్లి మండల డబుల్ రోడ్డును గుర్తించాలనే సంకల్పంతో ఈ ఉద్యమాన్ని చేపట్టామని స్టేట్ హైవే సాధన సమితి కన్వీనర్ మారం తిరుపతి యాదవ్ తెలియజేశారు.

## రూ.7కోట్ల పైచిలుకు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



పాలకుర్తి మండలం బసంతనగర్ గ్రామ పంచాయతీలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన 708.90లక్షల అభివృద్ధి పనులకు గురువారం రామగుండం ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. నలుగురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. నియోజక వర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి పరిచేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రతీ అర్హులైన లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓసిపి 3 సిహెచ్‌పి, ఏరియా వర్క్‌షాప్‌లో మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 సిహెచ్‌పి, ఏరియా వర్క్‌షాప్‌లో మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సమావేశం గురువారం జరిగింది. 202526 సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, కంపెనీ లక్ష్యాలు, భూగర్భ గనుల యంత్రముల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రాల వినియోగం, సింగరేణి సంస్థలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి తదితర అంశాలపై మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్టీ డిపార్ట్మెంట్ సభ్యులు ఎస్ఓటు జిఎం ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర ఉన్నారు. ఈ సమావేశంలో డిజిఎం వర్క్ షాప్ రాంరెడ్డి, సిహెచ్‌పి ఇన్‌చార్జ్ ఎవి.శ్రీనివాస్, యూనియన్ నాయకులు సాంబశివ రావు, ఫిట్ సెక్రెటరీలు నారాయణ, శగ్గం శంకర్ తదితరులున్నారు.

## జిడికె 11వ గనిపై మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిపై జిఎం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో మొదటి, రెండవ బదిలీలలో మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎంతోపాటు పలువురు వక్తలు మాట్లాడారు. మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే ఈ మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశంలో వివిధ అంశాల గురించి తెలియజేస్తూ సంస్థ పురోభివృద్ధికి సాధించాల్సిన అంశాలను వివరిస్తూ, ఉత్పత్తి ఉత్పాదకత పెంచుకోవడం కొరకు గనిలో పని చేస్తున్న కోల్ కట్టర్స్, సూపర్ వైజర్ స్టాఫ్, జనరల్ అసిస్టెంట్లు, క్లెనె మెన్స్ వివధ విభాగాల వారిగా వారు ఒక సమిష్టిగా ఏర్పడి సమాలోచనలు జరిపి వాటిని అమలు చేయుటకు సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకోవాలని, ఈ సమష్టి నిర్ణయాల వలన ఉత్పత్తి, ఉత్పదకతలు పెంచేందుకు అవకాశం లభిస్తుందని తెలిపారు. అనంతరం మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలోని గనులు వాటి పని తీరు గురించి వివరించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్దేశించిన బగ్గు ఉత్పత్తి, రవాణా సాధించుటకు ప్రణాళికల గురించి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి మాట్లాడారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, ఎజిఎం (ఐఈడి) ఆంజనేయులు, ఏజెంట్ 11 గ్రూప్ చిలక శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ పి.రమేష్, మేనేజర్ బి.మల్లేశం, ఇంజనీర్ రాందాస్, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, డివైఎస్‌సి రాజన్న, సంక్షేమ అధికారి రవీందర్, కమిటీ సభ్యులు, అధికారులు, ఉద్యోగులున్నారు.

## సింగరేణి ఆర్జీ 1లో ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

గోదావరిఖని, ప్రభాతవార్త:



79వ స్వాతంత్రి దినోత్సవం సందర్భంగా సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో ఉత్తమ ఉద్యోగులను యాజమాన్యం ఎంపిక చేసింది. ఇందులో జిడికె 1, 3వ గనికి చెందిన టెండాల్ సుందిళ్ళ ఎల్లయ్య, సపోర్ట్‌మెన్ పల్లె శ్రీకాంత్ యాదవ్, జిడికె 2, 2ఎ గనికి చెందిన క్లెనెమెన్ అన్నెపు సుధాకర్, సపోర్ట్‌మెన్ పంజాల రవి, జిడికె ఓసిపి 5 ఇపి ఆపరేటర్ నామని శ్రీనివాస్, జనరల్ అసిస్టెంట్ ఎండి.షబ్బీర్ అహ్మద్, జిడికె 11వ గనికి చెందిన ఎలక్ట్రిషియన్ మొదుంపల్లి రామస్వామి, ఎస్‌డిఎల్, ఎల్‌హెచ్‌డి ఆపరేటర్ జక్కుల శ్రీనివాస్, జిడికె సిఎస్‌పి 1 జనరల్ అసిస్టెంట్ బుదిమ సమ్మయ్య, జిడికె ఓసిపి 5 ఇపి ఆపరేటర్ రౌతు లక్ష్మినారాయణ ఉన్నారు. వీరిని స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకల్లో సన్మానించనున్నారు.

## క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఉద్యోగం దానంతటదే వెతుక్కుంటూ వస్తుంది

లక్ష్యంతో చదివితేనే విజయం వరిస్తుంది – ఆచార్య డాక్టర్ సతీష్
ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే

పెద్దపల్లి, ప్రభాతవార్త:




క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఉద్యోగం దానంతటదే వెతుక్కుంటూ వస్తుందని జెఎన్‌టియు కొండగట్టు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సతీష్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్‌లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు గురువారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జెఎన్‌టియు కొండగట్టు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ సతీష్, దాసరి మనోహర్ రెడ్డి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు, ఎస్సార్ యూనివర్సిటీ రీసెర్చ్ అండ్ డీల్ ప్రొఫెసర్ డాక్టర్ సమ్మయ్య, మోటివేషనల్ స్పీకర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారి భవిష్యత్తు గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ వైపు అడిగేయడం శుభసూచికమని, ట్రినిటీ ఇంజనీరింగ్ అటానమస్ కళాశాలను ఎంచుకోవడం ఒక తెలివైన నిర్ణయమని, కళాశాల ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించడం కొరకు ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ గత 40 సంవత్సరాలుగా మారుమూల ప్రాంతంలో చదువుతున్న విద్యార్థులకు సేవలందిస్తూ ఎందరో మంది విద్యార్థుల జీవితాలను స్థిర పడే విధంగా చేస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం జాయిన్ అయిన విద్యార్థులు మొదటి రోజు నుండే ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను నేర్చుకుంటూ క్రమశిక్షణతో చదివి ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏవో సురేష్, చొప్పరి వంశీ, విభాగాధిపతులు పద్మిని , స్వాతి, లక్ష్మి, ప్రభాకర్, డాక్టర్ ఆరిఫ్ మరియు సీనియర్ ఆధ్యాపకులు వెంకటస్వామి, మహేందర్, రామ్మూర్తి, కొప్పుల శ్రీనివాస్, కిషన్, రవీందర్, రాజు విజయ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత లక్ష్యంగా తిరంగా ర్యాలీలు



### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:

దేశ సమగ్రత సుస్థిరత లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన గల్లి గల్లిలో తిరాంగా యాత్రలు నిర్వహిస్తుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పదండి మాజీ మండల ఎంపీటీసీ ఫోరం కన్వీనర్ సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి రూరల్ మండలం బిజెపి శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నిర్వహించిన తిరంగా ర్యాలీలో పాల్గొన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయంగా భారతదేశ ఎదుగుదలను ఓర్చుకోలేని డీప్ స్టేట్ దేశంలో టుకుడే టుకుడే గ్యాంగ్, ఖలిస్తాన్ వేర్పాటు వాదులతో చేస్తున్న కుట్రలకు దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 2014 నుంచి భారత్ సాధించిన ఆర్థిక , సైనిక విజయాలు కాపాడుకోవడం లక్ష్యంగా ప్రతి యువకుడిలో జాతీయ భావాలు రగులు కొలపడానికి ప్రతి బిజెపి నాయకుడు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ గారు మాజీ సర్పంచ్ గుంట రవి, మాజీ ఎంపీ టీసీలు తోట కోటేష్ గొల్ల సునంద గట్టయ్య నాయ కులు సింగిరెడ్డి భూమా రెడ్డి, విలా సాగరం అంజ య్య,దొంతిసారపు సం పత్, తాటికొండ కుమార్, పెద్ది వీరేశం, బద్దెనపల్లి రాజేం దర్ మద్ది శ్రీనివాస్ దీకొండ రమణ సాయి, ఒళ్ళజి వెంకటస్వామి జ క్కుల అంజయ్య, గసి కంటి రవి,శిరవేణి శేఖర్ గుండె వెంకటేష్,సింగశైని కన కయ్య బొజ్జ అంజయ్య వెల్మ దామోదర రెడ్డి,జక్కుల శంకర్ , ఏముండ్ల రవి ఎడ్ల సురేష్, సంబోదు వెంకటేష్,చందు, బండారి సంపత్,నిమ్మల కుమార స్వామి, ఉరడి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన ఇద్దరు పోలీస్ అధికారులు

### -అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించి నందుకుగాను కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ ఇద్దరు పోలీస్ అధికారులు..ఎందుకు కావడం పట్ల గురువారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారువిధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపిక అయన స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్, మల్యాల పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ ఐ గా విదులు నిర్వహిస్తున్న రుద్ర కృష్ణకుమార్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా 11 మంది పోలీస్ అధికారులకు ఇండియన్ పోలీస్ మెడల్ రాగా జిల్లా నుండి ఇద్దరు పోలీసు అధికారులు ఎంపిక కావడం అభినందనీయ విషయమని అన్నారు.రాజేశుని శ్రీనివాస్ 1989 లో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరి 2012 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి మరియు 2019 లో ఏఎస్ఐ గా పదోన్నతి పొందినారు. 2012 సంవత్సరంలో రాష్ట్ర పోలీసు సేవా పథకంకు మరియు 2019 లో ఉత్తమ సేవా పథకం కు ఎంపిక కావడం జరిగింది. 36 సంవత్సరాలు గా ఎలాంటి రిమార్క్ లేకుండా పోలీస్ డిపార్ట్మెంట్ కు చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక కావడం జరిగింది.రుద్ర కృష్ణ కుమార్ 1989 లో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరి 2017 లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి మరియు 2021 లో తిళీ। గా పదోన్నతి పొందినారు. 2022 సంవత్సరంలో రాష్ట్ర పోలీసు సేవా పథకం కు ఎంపిక కావడం జరిగింది. 36 సంవత్సరాలు గా ఎలాంటి రిమార్క్ లేకుండా పోలీస్ డిపార్ట్మెంట్ కు చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక కావడం జరిగింది.

## ఎస్.ఎస్.సి టాప్ పర్ఫార్మింగ్ లిస్టులో బీర్పూర్ మండల విద్యార్థులు

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో 2025 సంవత్సరంలో వెలువడిన పదవ తరగతి ఫలితాలలో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీర్పూర్ మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, డి ఈ ఓ విడుదల చేసిన టాప్ పర్ఫామెన్స్ స్టూడెంట్స్ జాబితాలో చోటు బాలుర జాబితాలో తుంగూరు గ్రామానికి చెందిన విద్యార్థి బుష హర్ష, బాలికల జాబితాలో బీర్పూర్ పాఠశాల విద్యార్థిని కడారి అమూల్య అవార్డులకు అవార్డుకు ఎన్నికైన విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజున జిల్లా కలెక్టర్ చేతుల మీదగా మెమెంటో తో పాటు పదివేల రూపాయల ప్రైజ్ మనీ బహుమతిగా అందుకోబోతున్నట్టు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, నరసింహమూర్తి లు తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకోబోతున్న విద్యార్థులకు బీర్పూర్ మండల ప్రజలు యువకులు, అభినందనలు తెలిపారు.

## ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

### -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గణేష్ నవరాత్రుల సందర్భంగా అధిక స్థాయిలో శబ్ద కాలుష్యాన్ని సృష్టించే డీజేలు, భారీ సౌండ్ సిస్టంల వినియోగం పూర్తిస్థాయిలో నిషేధం అని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధిక స్థాయిలో శబ్ద కాలుష్యాన్ని సృష్టించే డీజేలు మరియు సౌండ్ సిస్టంలు పూర్తిస్థాయిలో నిషేధమని ఇట్టి విషయంలో గణేష్ మండప నిర్వహకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. గణేష్ విగ్రహ ప్రతిష్టాపన నుండి మొదలుకొని నిమజ్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నరు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా గణేష్ నవరాత్రులు పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని ఎస్పి కోరారు. జిల్లాలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతున్నామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే లేదా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించలని సూచించారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యాసంస్థలలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు కృష్ణుని వేషధారణలో ఉట్టి కొట్టడం పలువురుని ఆకర్షించింది ఈ సందర్భంగా పాఠశాలల కరస్పాండెంట్లు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గుర్రం ఆనంద రెడ్డి లింగారావులు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలంటే విద్యార్థి దశ నుండి సంస్కృతి సాంప్రదాయాలు అలవాటు చేయాలని అన్నారు అందులో భాగంగానే తమ విద్యాసంస్థలలో ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల పదవీకాలం పొడగింపు

చొప్పదండి ప్రభాతవార్త:

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ), ప్రాథమిక సహకార సంఘాల (పీఏసీఎస్), టీజీసీఏబీ పాలక వర్గాల పదవీ కాలాన్ని పొడిగిస్తూ తెలంగాణా ప్రభుత్వం గురువారం ఉత్తర్వు జారీ చేసింది. ఆయా సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలం ఈనెల 14వ తేదీతో ముగుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. తెలంగాణా సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం సెక్షన్ 32(7)(ఏ) కింద మరో ఆరు నెలలపాటు పాలక వర్గాల పదవీ కాలాన్ని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

# చొప్పదండి వార్త



## ఇండియన్ పోలీస్ మెడల్ కి ఎంపికైన మల్యాల ఏఎస్ఐ కృష్ణకుమార్

మల్యాల, ప్రభాతవార్త:



పోలీస్ శాఖలో విశేషమైన సేవలు అందించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కి మల్యాల ఏఎస్ఐ రుద్ర కృష్ణ కుమార్ ఎంపికయ్యారు, విధి నిర్వహణలో భాగంగా అతి కష్టపడి పని చేసే పోలీసు అధికారులకు ఈ గుర్తింపు లభించడం జరుగుతుంది, కేంద్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్‌కి కృష్ణ కుమార్ ఎంపిక అయినట్లు ఆదేశాలు జారీ అయ్యాయి, రాష్ట్రవ్యాప్తంగా 11 మంది పోలీసు అధికారులకు ఇండియన్ పోలీస్ మెడల్ రాగా, జిల్లాకు చెందిన రాజేష్ ని శ్రీనివాస్ కు కూడా ఈ మెడల్ కు ఎంపికయ్యారు, కాగా వీరిద్దరూ ఎంపిక కావడం పట్ల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు, వీరికి 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవం రోజు పోలీస్ మెడల్ ను అందుకొనున్నారు, ఇదిలా ఉండగా ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న సందర్భంగా కృష్ణకుమార్ ను మల్యాల పోలీస్ సర్కిల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## బాలికల గురుకులంలో ఉచిత వైద్య శిబిరం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వాతి ప్రాథమిక ఉన్నత ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ ఎం వెంకటస్వామి సూపర్వైజర్ శ్రీదేవి జాకీర్ హుస్సేన్ ఏఎన్ఎం నల్లల పుష్పలత ఆశ వర్కర్లు పద్మ స్వరూప పాల్గొనగా నగునూరులోని ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు డాక్టర్ సాయి భవాని డాక్టర్ కీర్తి వైద్య సేవలను అందించారు హెచ్ ఎస్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పై ప్రణవ్‌కు వినతి

### - పరిష్కరించాలని కోరిన ప్రశాంత్ పటేల్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త మద్దుల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ కు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, త్వరలోనే గ్రామ సమస్యలు పరిష్కారమవుతాయని యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగరనుందని, గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకెళ్తాయని ప్రశాంత్ పేర్కొన్నారు.




# దేశంలోనే మెడికల్ హబ్‌గా తెలంగాణ

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో దేశంలోనే తెలంగాణ మెడికల్ హబ్‌గా మారిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అర్హులైన 40 మంది లబ్ధిదారులకు మంజూరైన 12లక్షల 93వేల రూపాయల విలువజేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యారోగ్య రంగంలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతి ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని, సిఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 నుంచి 10లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికి ఉన్న



చిత్తశుద్ధిని చాటుకున్నారని అన్నారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వ ం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వం సిఎం సహాయ నిధి కింద 10 సంవత్సరాల్లో రూ.400కోట్లు పంపిణీ చేస్తే, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేశామని అన్నారు.

# రజాకర్ల పాలనలో రక్షణ కొరకై నిర్మించిన బురజులు

**-జాతీయ జెండా రంగులతో కళకళలాడుతున్న బురుజులు**

ప్రభాతవార్త కోనరావుపేట:

రజాకార్ల నిరంకుశ పాలనను ఎదుర్కోవడానికి గ్రామాల్లో నిర్మించిన బురుజులు రజాకార్ల పోరాటానికి చిహ్నంగా మారాయి. ఇప్పుడు ఆ బురుజులు ఆ గ్రామాల ప్రజాప్రతినిధులు జాతీయ జెండా రంగులను వేసి జాతీయ చిహ్నంగా మార్చారు. కోనరావుపేట మండలంలోని నిమ్మ పెల్లి, ధర్మారం,కొలనూరు గ్రామాల్లో బ్రిటిష్ నవాబ్ రజాకార్ల తో పోరాటానికి బురుజులను మన పోరాట యోధులు నిర్మించుకొని వారిని ఎదుర్కొనేవారు. శత్రువుల నుండి రక్షి ంచుకోవడానికి మనవాళ్ల బురుజులు నిర్మించి సెంట్రీగా కావలా కాస్తూ బురుజులు రక్షణగా ఉండేది. మృదు పైన ఉండి సెంట్రీగా ఉన్న వ్యక్తి శత్రువులను గమనించి పోరాటానికి ఉపయోగపడే విధంగా నిర్మించిన బురుజులు ఆనాటి జ్ఞాప కాలు గుర్తుగా మిగిలాయి. ఇప్పుడు ఆ బురుజులను ఆ గ్రామాల ప్రజాప్రతి నిధులు జాతీయ జెండా రంగులను వేసి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తున్నారు గ్రామాల్లో పురవీధుల్లో ఉండడంవల్ల జాతీయ జెండా రంగులు వేయడం వల్ల సూపర్ లను ఆకట్టుకుంటున్నాయి.



## గిరిజన తండాల్లో తీజ్ ఉత్సవాలు

ప్రభాతవార్త కోనరావుపేట:



గిరిజనుల బతుకమ్మగా కొలిచే తీజ్ ఉత్సవాలను మండలంలోని జై సేవాలాల్ ఊరు తండా, భూక్య రెడ్డి తండా, కమ్మర్ పేట తండా గ్రామా లలో గురువారం అత్యంత వైభవంగా తీజ్ పండగనుజరుపుకున్నారు. యువతులమహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రతి సంవత్స రంశ్రావణమాసం లో గిరిజన తండాల్లో మహిళలు తీజ్ ఉత్సవాలను జరుపుకుంటారు. గోధుమలను మొలక పోసి నారుగా పెరిగిన తర్వాత తొమ్మిది రోజులపాటు ఉపవాస దీక్షలు యువతులు మహిళలు చేసి కుటుంబ సభ్యులు పంటలు బాగుండాలని వేడుకొని మహిళలు గోధుమ నారును నెత్తిన పెట్టుకొని ఆయా చెరువులో నిమజ్జనం చేశారు.

## రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. రేవతి నక్షత్రం సందర్భంగా అనంతరం పద్మనాభ స్వామివారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకం, పరివార దేవతార్చనలు, సాయంత్రం సదస్యం గావించారు.

## కిష్టంపేటలో మీకోసం పోలీస్ కార్యక్రమం

చందుర్తి ఆగస్టు 14 ప్రభాతవార్త:



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో గురువారం పోలీస్ మీకోసం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు, చందుర్తి మండల ఎస్సై ఎస్సై రమేశ్ మాట్లాడుతూ నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, డయల్ 100 వినియోగం, మహిళా భద్రత, సైబర్ భద్రత సూచనలు, 1930 సైబర్ హెల్ప్‌లైన్, సంచార్ సాథి వెబ్‌పోర్టల్, సిఈఐఆర్ పోర్టల్ తదితర అంశాలపై ఎస్సై అవగాహన కల్పించారు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181, ఫైర్ సర్వీసెస్ 101, మాదక ద్రవ్యాల ముప్పు, ట్రాఫిక్ రూల్స్, మోసపూరిత కాల్స్,ఓటీపీ మోసాల నివారణ, సోషల్ మీడియా జాగ్రత్తలు తదితర వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అదుపుతప్పి పొలంలోకి దూసుకు వెళ్లిన కారు

ఓదెల ,ప్రభాతవార్త:




ఓదెల మండలంలోని బాయ మ్మపల్లి గ్రామ సమీపంలో అదుపు తప్పి పొలంలోకి దూసుకు వెళ్లిన కారు హనుమకొండ నుండి మడకకు పెండ్లికి వెళుతున్న టీఎస్ 03 ఎఫ్ బి 91 91 గల వాహనం గురువారం మండలంలోని భాయ మ్మపల్లి గ్రామ పరిధిలో గల బీరన్న గుడి వద్ద రోడ్డు మూల మలుపు వద్ద కారు డ్రైవింగ్ అదుపుతప్పి కారు పొలంలోకి దూసుకు వెళ్లిందని కారులో ఉన్న భార్య భర్తలు ఇద్దరు క్షేమంగా ఉన్నారని బెలూన్స్ ఓపెన్ అయినాయని ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో కారులో ఉన్న దంపతులు ఊపిరి తెలుసుకున్నారని పోలీసులకు సమాచారం అందగానే పోలీసులు వెంటనే వచ్చినట్లు స్థానికులు తెలిపారు

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**-బిజెపి ఓబిసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్**

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని గురువారం నెహ్రూ యువ కేంద్రం,మై భారత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు పర్యా వరణ పరిరక్షణ పై వ్యాస రచన పోటీలు , ఉపన్యాస పోటీలు నిర్వహిం చారు. వారికి ప్రథమ ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణం కాపాడే బాధ్యత మన అందరిదే.దేశాన్ని పర్యావరణాన్ని కాపాడడం కూడా ఒక భాగమే సహజ వనరులను రక్షి ంచాలి.మన చుట్టూ ఉన్న ప్రకృతిని,జీవ రాశులను, గాలి,నీరు,నేలను కాపాడటమే పర్యావరణ కోసం. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చాలా నిధులు కేటాయిస్తుందని.పెద్ద ఎత్తున మొక్కలను నాటుతున్నారని వాటిని సంరక్షి ంచాలని లేని పక్షంలో భవిష్యత్తులో ఆక్సిజన్ సిలిండర్లు తో ఆక్సిజన్ పెట్టుకునే దుస్థితి ఏర్పడుతుందని స్వచ్ఛమైన గాలి కోసం అడవులకు వెళ్లాల్సి వస్తుంది.మనం బ్రతకాలి మన చుట్టూ ఉన్న జీవరాశులు కూడా బ్రతకనివ్వాలి.మనం పూర్తి గా ప్లాస్టిక్ ను వాడకూడదని ఇప్పుడు నుండి ప్లాస్టిక్ ను బ్యాన్ చేసుకోవాలని సంకల్పం తీసుకోవాలి.పీల్చే గాలి విషం అయితే భవిష్యత్ తరాలు విషాద తరంగా మారుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం, మై భారత్ జిల్లా వాలంటీర్ గంగిపల్లి స్వామి ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మధు వాణి,యువ నాయకులు పెద్ది శ్రావణ్,బొబ్బిలి గణేష్, మోతే నితిన్ , ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ గర్భిణి ప్రసవం

**-తల్లి, బిడ్డ క్షేమం**

చందుర్తి ఆగస్టు 14 ప్రభాతవార్త:

108 అంబులెన్స్ లో పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చిన ఘటన చందుర్తిమండలంలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.చందురి మండలం సనుగుల గంగిరెడుల కాలనీకి చెందినబేకుమల్ల శిరీష(22)కి గురువారం తెల్లవారుజామున పురిటి నొప్పులతో ఇబ్బంది పడింది. గర్భిణీని తరలించేందుకు ఏవాహనం అందుబాటులో లేక పోవడంతో కుటుంబ సభ్యులు 108అంబులెన్ కు సమాచారం ఇచ్చారు. దీంతో అంబులెన్స్ లో వేములవాడ ఏరియా అసుపత్రికి తరలిస్తుండగా పురిటినొప్పులు అధికమైయ్యాయి. దీంతో మార్గమధ్యలో అంబులెన్స్ ఆపి అంబులెన్స్ పైలెట్ మహేష్,ఈఎంటీ గణేష్ లు శిరీషా కు కుటుంబ సభ్యులసహకారంతో అంబులెన్స్ లో సుఖ ప్రసవం చేశారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.అంబులెన్స్ లో ప్రసవం చేసిన 108 సిబ్బందిని మండల ప్రజలు అభినందించారు.



# మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మారనున్న మంథని ప్రభుత్వ ఆసుపత్రి రూపురేఖలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాల కోసం 20 లక్షల నిధులు కేటాయించిన మంత్రి**

**మంథని,ప్రభాతవార్త:**



మంథని ప్రభుత్వ ఆసుపత్రిగా అభివృద్ధి కోసం రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాలతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష నిధులు మంజూరు చేయడం జరిగిందనీ జిల్లా మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరతతో రోగులు ఇబ్బందులు పడకుండా ఉండడానికి ఇద్దరు నూతన డాక్టర్ నియమించడం జరిగిందని ,రోగుల సౌకర్యార్థం రూ.5 లక్షల రూపాయలతో సామాజిక ఆసుపత్రి లో వెయిటింగ్ హాల్ నిర్మాణం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మాత శిశు ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం కొత్తగా రూ.12లక్షలతో అల్ట్రా సౌండ్ స్కానింగ్, పుట్టిన పసిపాపల కోసం రూ.1.12 లక్షలతో వార్నర్, ఫోటోతెరపి సామాజిక, మాత శిశు ఆసుపత్రి లో రోగుల సౌకర్యం రూ.1.80 లక్షలతో ఆర్ ఒ ప్లాంట్ల ఏర్పాటు చేసి త్వరలో మంత్రి శ్రీధర్ బాబు గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని డాక్టర్ శ్రీధర్ తెలిపారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకంతో వస్తున్న రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించడమే ప్రథమ లక్ష్యమని జిల్లా మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు.

# పజా ప్రభుత్వంలో మరో ఆరు నెలల పాటు సహకార సంఘాల పదవీ కాలం పెంపు

**సిఎం రేవంత్ రెడ్డికి శ్రీధర్ బాబు, తుమ్మల చిత్రపటాలకు పాలాభిషేకం**

**రైతుల తరపున కృతజ్ఞతలుతెలిపిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథని రూరల్, ప్రభాతవార్త :**



ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాల పదవి కాలం మరో ఆరు నెలలు పొడగించి మాపై ఎంతో బాధ్యతను పెట్టిందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. సహకార సంఘాల పదవి కాలం మరో ఆరు నెలలు పొడగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు జారి చేసిన సందర్భంగా గురువారం సాయంత్రం మంథని సహకార సంఘం పాలవర్గ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ల చిత్ర పటాలకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ పాలకవర్గ సభ్యులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లడుతూ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని సంఘ వ్యాపారాన్ని ద్విగ్విజయంగా సాగిస్తూ సభ్యులు, రైతుల అవసరాలను తీర్చడం జరిగిందని అన్నారు. గ్రామగ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను దళారుల భారి నుంచి కాపాడటం తో పాటు ధాన్యం లో ఎలాంటి కోతలు లేకుండా ప్రభుత్వ మద్దతుధరను అందిచడం తో పాటు సన్న వడ్ల కు క్వింటాల్ కు రూ.500 బోనస్ అందిచామని తెలిపారు. అంతే కాకుండా రైతుల కు రూ.2లక్షల రుణ మాఫీ చేశామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయిస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా సంఘ సభ్యుల వ్యవసాయ పెట్టుబడుల అవసరాలను తీర్చేందుకు సకాలంలో సభ్యులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను అందజేసి వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నామని తెలిపారు. సంఘ పరిధిలోని నాగారం గ్రామ శివారు, నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు ప్రక్కనే 3ఎకరాల 20గుంటల భూమిని కొనుగోలు చేసి రైస్ మిల్లు నిర్మాణానికి తగు కసరత్తు చేస్తున్నామని తెలిపారు.అలాగే గుంజపడుగు గ్రామా శివారు లోని 4 ఎకరాల ప్రభుత్వ స్థలలో పిఎం కుసుమ్ ద్వారా రూ.3.50 కోట్లతో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు టెండర్లు పూర్తి చేసుకొని ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ సోలార్ ప్లాంట్ ద్వారా సంవత్సరానికి రూ.50 లక్షల ఆదాయం సంఘానికి సమకూరుతుందని అన్నారు. మరో ఆరు నెలల పదవీ కాలాన్ని పెంచి మాపై ఎంతో బాధ్యతను పెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, టిజిక్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావులకు ఈ సందర్భంగా మా సంఘ పాలకవర్గం, రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఇన్ని రోజులు సంఘం అభివృద్ధికి సహకరించిన సభ్యులు, రైతులు, అధికారులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృత్తతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు పెద్దిరాజు ప్రభాకర్, సిరిముర్తి ఓదెలు, గడ్డం పోచం, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీమొండయ్య, ఉడుత మాధవి పర్వతాలు యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ లు రావాలంటే... రెండేళ్లు గడవాల్సిందేనా ?

**గ్రామాలకు పెద్ద దిక్కు పంచాయతీ కార్యదర్శులే**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ సర్పంచ్ ల పదవీ కాలం పూర్తి కాబడి, నూతన సర్పంచ్ లు రావటానికి రెండు సంవత్సరాల కాలం గడవాల్సిందేనా అని చిగురుమామిడి మండలం లోని పదిహేడు గ్రామాల్లో ని ప్రజలు అంటున్నారు, ఆవేదన చెందుతున్నారు. అదిగో, ఇదిగో అంటూ తెగని బీసీ రిజర్వేషన్ పంచాయతీ ముందట ఏసుకొని కాలం వెళ్ళదీస్తున్న ప్రభుత్వం కనీసం ప్రత్యామ్నాయ మార్గాలు కూడా ఏర్పాటు చేయడం లేదని, పేరుకే స్పెషల్ ఆఫీసర్లను నియమించి చేతులు దులుపుకుంది అని అంటున్నారు. గ్రామ పరిపాలన చూసే సమయం లేక స్పెషల్ ఆఫీసర్లు వారి శాఖా పర పనులు చూసుకునే సరికే టైం సరిపోతుందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇక ఎటోచ్చి గ్రామానికి పెద్ద దిక్కు పంచాయతీ కార్యదర్శి మాత్రమే అయ్యి ప్రజల బాగోగులు చూసుకుంటున్నారు. కానీ గ్రామానికి ఉండవల్సిన సర్పంచ్, ఎంపీటీసీ, ఉపసర్పంచ్ పాలక వర్గ సభ్యులు అందరూ కలిసి కట్టుగా గ్రామ పరిపాలన చేయాల్సి ఉండగా కేవలం ఒక్క పంచాయతీ కార్యదర్శి మాత్రమే వారందరి పనులు మీద వేసుకొని చేయడం భారంగా మారిందని, ఒత్తిడి పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తి ప్రాణాల మీదకు తెచ్చుకుంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారాలకు లక్షల్లో అప్పులు తెచ్చి పని చేయాల్సి వస్తుందని ప్రభాత వార్త ద్వారా గోడు వెళ్ళబోసుకుంటున్నారు. ఆర్థిక సంఘం నిధులు రాకపోవడం, రాష్ట్ర ఆర్థిక నిధులు కూడా గత మూడు సంవత్సరాల నుండి రావడం లేదని వారు అంటున్నారు. ఈ వ్యవస్థ ఇలానే కొనసాగితే మరో కొద్ది నెలల్లో గ్రామాల్లో అల్లర్లు, అలజడులు, పారిశుధ్య లోపం, సిబ్బందికి జీతాలు రాకపోతే త్రాగు నీరు, ఇతర వ్యవస్థ లు కూడా కుంటుబడి పోతాయని గ్రామాల్లో విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# తిమ్మాపూర్ మండలం ఆశ వర్కర్స్ యూనియన్ ఎన్నిక

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



తిమ్మాపూర్ మండలంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశ వర్కర్స్ యూనియన్ మహాసభలు నాయిని రజిత అధ్యక్షతన జరిగాయి.ఈ మహాసభలకి సీఐటీయూ జిల్లాకార్యదర్శి ఎడ్లరమేష్, ఆశ వర్కర్స్ యూనియ న్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీలత ముఖ్య అతిథిలుగా హాజరైనారు. తిమ్మాపూర్ పీహెచ్ ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా నాయిని రజిత, ప్రధాన కార్యదర్శి బూడిద రజిత, కోశాధికారిగా పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీలత తెలియచేశారు.సీఐటీ యూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ ఆశ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీ శుభాకాంక్షలు తెలియచేశారు.సీఐటీయూ అనుబంధ యూనియన్స్ మహాసభలు కిందిస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మహాసభలు ప్రారంభం కావటం జరిగింది.ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ ఆగస్టు 28 తేదీన జిల్లాకేంద్రం లో జరుగుతుందని తెలిపారు.ఆశ వర్కర్స్ సమస్యల కోసం సీ ఐ టీ యూ నిరంతరం పోరాటాలు చేసిన చరిత్ర ఉన్నది.ఆశ వర్కర్లను కనీసం కార్మికులుగా గుర్తించడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.గత 20 సంవత్సరాలుగా వైద్యరంగంలో అనేక పనులను ప్రజలకు అందిస్తున్నారు. వీరికి కార్మికులుగా గుర్తించకపోవడం ఈఎస్ఐ, పీఎఫ్ ప్రమాద బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం, డ్యూటీ చార్జ్, స్థిర వేతనం లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కి నిదర్శనంగా కనబడుతున్నాయి.ఆశా కార్యకర్తలను అనేక ప్రభుత్వాలు నమ్మించి మోసం చేసిన పరిస్థితి కనబడుతుంది.సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై పోరాటాలే మార్గమే తప్ప మరో మార్గం లేదు అందుకని ప్రతి ఆశ కార్యకర్త ప్రభుత్వాలపై తిరుగుబాటు చేసి కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం నిర్మాణపరంగా,రాజకీయంగా, సిద్ధాంతపరంగా చైతన్యవంతులు కావాలని కోరారు. దేశంలో అనేక రంగాల కార్మికులు కూడా ఇబ్బందులు ఎదురుకొంటున్నారు.అందరం కలిసి ఉమ్మడిపట్టుదల తో ఐక్య ఉద్యమాలు ఈ మండలంలో చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండలంలోని ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.




# ఘనంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**మంథని రూరల్ , ప్రభాతవార్త:**



మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు పోగుల మహేందర్ జన్మదిన వేడుకలు గురువారం రాత్రి బిట్టుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బానసంచ పేల్చి గ్రామ ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గువ్వల రాయమల్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోగుల సాగర్, కాసు రాజేందర్, చిలువేరి మల్లయ్య, యూత్ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, యూత్ ఉపాధ్యక్షుడు చెరుకుతోట భగత్, మాజీ ఉపసర్పంచ్ తెలుసూరి కుమార్, పోగుల బుచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి

**సింగరేణి ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర రావు**

**ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సింగరేణి ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర రావు సూచించారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో గురువారం మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ3 ఏరియాలోని ఓ.సి1 ఉపరితలగని సైట్ ఆఫీస్ నందు గురువారం నిర్వహించిన కార్యక్రమాన్ని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు.ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ,అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పనిచేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఏఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణిసంస్థలో ఉద్యోగులకోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత,ఉత్పత్తి,ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు.కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులుడి.తిరుపతిరావు,గడ్డంతిరుపతి,ఏరియాఇంజనీర్ వైవి.శేఖరబాబు, ఐఈ డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ పాపయ్య , సంక్షేమ అధికారి సాయి స్వరూప్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి తీరం వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండాలి

### -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

ధర్మపురి-ప్రభాతవార్త:

గోదావరి నది ప్రవాహం పెరుగుతుండడంతో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా గోదావరి తీరం వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్థానిక అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంతో పాటు కడెం ప్రాజెక్టు నుండి నీటిని వదలడంతో గోదావరి నీటిమట్టం పెరుగుతుండగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ధర్మపురి గోదావరి తీరాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గోదావరి నదిలోకి ఎవరు వెళ్లకూడదని, ఫోటోలు, సెల్ఫీలు తీయకూడదని సూచించారు. గోదావరి తీరం వద్ద పోలీసులు, రెవెన్యూ అధికారులు, దేవస్థానం అధికారులు సమన్వయంతో భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను



అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. ప్రజలు తమ అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్ కు డయల్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట తహసిల్దార్ శ్రీనివాస్, స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్ తదితరులున్నారు.

## నూతన నియామకం

ధర్మపురి, ప్రభాతవార్త:



బిజెపి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధర్మపురికి చెందిన పిల్లి శ్రీనివాస్‌ను నియమిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, అలాగే తన నియామకానికి సహకరించిన బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

### -ఇద్దరు యువకుల మృతి

వెల్గటూర్, ఆగస్టు13(ప్రభాత వార్త):





వెల్గటూర్ మండలంలోని పాశి గామ స్టేజి సమీపం లోని హరిత హోటల్ వద్ద రాష్ట్ర రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయపట్నం నుండి కరీంనగర్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు వెల్గటూర్ మండలం లోని పాశిగామ గ్రామంలోని హరిత హోటల్ వద్ద బర్రెను ఢీ కొట్టి ఎదురుగా రాయపట్నం వైపు వెళ్తున్న బైక్ ను బలంగా ఢీ కొట్టింది. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట్ మండలం ఇటిక్యాల కు చెందిన మేడి గణేష్(25) అక్కడికక్కడే మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన మరో యువకుడు ముచ్చకుర్తి అనిల్(24) తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలిస్తుండగా అనిల్ అనే యువకుడు కూడా మృతి చెందాడు. ఎండపల్లి మండలం లోని రాజా రామ్ పల్లి గ్రామంలో జరిగిన ఒక పెళ్లి వేడుకకు హాజరై తిరిగి వెళ్తున్న క్రమంలో దారుణ రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు యువకులు మృత్యువాత పడడంతో వారి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల్లో ఒకరు ఇటీవలే కానిస్టేబుల్ కొలువుకు ఎంపికై విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ఇలా అర్ధాంతరంగా చనిపోవడం తో వారి కుటుంబ సభ్యుల రోదనలు కలిచివేసాయి. ప్రమాద ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.

## జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ కళాశాలలో రెండోవిడత లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ శిబిరం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కమీషనర్ అండ్ డైరెక్టర్ సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ తెలంగాణ హైదరాబాద్ ఆదేశాల ప్రకారం 2025 ఆగష్టు 18 సోమవారము నుండి 2025 అక్టోబర్ 22వరకు 50 ప్రభుత్వ పని కొన్ని దినాలలో రెండవ విడత లైసెన్స్ సర్వేయర్ల శిక్షణా శిబిరాన్ని ఎస్ కెఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల లో జగిత్యాల ఉదయం 10.00 నుండి సాయంత్రం 05:00గం. ల వరకు థియరీ ప్రాక్టికల్ తరగతులు నిర్వహించనున్నారు రెండవ విడతలో భాగంగా మొత్తం 123 మంది సర్వేయర్లకు శిక్షణ ఇవ్వనున్నారు లైసెన్స్ సర్వేయర్ అభ్యర్థులు శిక్షణా తరగతులకు హాజరు కావాలని శిక్షణానంతరం 2025 అక్టోబర్ 26 వ తేదీన థియరీ ప్లాటింగ్ పరీక్షలు2025 అక్టోబర్ 23 నుండి 2025 అక్టోబర్ 25 వరకు ప్రాక్టికల్స్ 2025 అక్టోబర్ 29 నుండి 2025 అక్టోబర్ 31 వరకు పరీక్ష పత్రాలు మూల్యాంకం చేయనున్నారుఅప్రెంటిస్ పరీక్ష 2025 నవంబర్ 1 నుండి 2025 డిసెంబర్ 20 తేదీ వరకు నిర్వహించనున్నారు ఫలితాల అనంతరం అర్హత పొందిన సర్వేయర్లకు2026 జనవరి 16 నుండి 2026 జనవరి 28 తేదీ వరకు లైసెన్స్ జారీ చేయనున్నారు రెండవ విడత లైసెన్స్ సర్వేయర్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఏమైనా సందేహాలు అంటే జిల్లా సర్వే అధికారి జగిత్యాల సంప్రదించాలని తెలిపారు

# విద్యుత్ అంతరాయం

### -నిలిచిన బ్యాంకు సేవలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడటంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో గురువారం సేవలు నిలిచి పోయాయి. దీంతో ఖాతాదారులు అసహనం వ్యక్తం చేశారు. గొల్లపల్లి మండలంలోనే 35 సంవత్సరాలు సేవలందిస్తూ అత్యధిక ఖాతాదారులు కలిగిన బ్యాంకుకు జనరేటర్ లేకపోవటం తో ఖాతాదారులకు సేవలు నిలిపివేశారు దీంతో ఖాతాదారులు ఇబ్బంది పడ్డారు. గోల్డ్ లోను గడువు ముగిసిన ఖాతాదారులు ఇతర ఖాతాదారులు బ్యాంకుకు రావటం ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో బ్యాంకు ఎదుట విద్యుత్తు, నెట్వర్క్ లేకపోవడంతో సేవలు అందించలేమని బోర్డు ఏర్పాటు చేశారు. శుక్రవారం నుండి మూడు రోజులపాటు సెలవు దినాలు కావటంతో బ్యాంక్ సిబ్బందిపై ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అబ్దుల్ రహీంను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ 44 వార్డుకు చెందిన ఆలేసున్న ఆఫీస్ అధ్యక్షులు అబ్దుల్ రహీం కొన్ని రోజులుగా గుండె సంబంధించిన వ్యాధితో హైదరాబాదులో చికిత్స పొంది ఇటీవల ఇంటికి విచ్చేయగ గురువారం వారి నివాసంలో పరామర్శించిన శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శీను ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం వార్డు ఇంచార్జ్ మహమ్మద్ ఫరూక్,తస్వీర్ పంబాల రాము, ఆబిద్ భాయ్ ,ఈర్షదలి సాబ్, రొమాన్ పాల్గొనడం జరిగింది

ధర్మపురి వార్త

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారంపల్లి సేవలు ఆదర్శంగా నిలవాలి :మోర బద్రేశం

ఎండపల్లి,ప్రభాతవార్త:




మండలంలోని రాజారంపల్లి లో మాస్టర్ మైండ్ పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా ముఖ్య అతిథిగా ఇన్స్టాలేషన్ ఆఫీసర్ మోర బద్రేశం హాజరై నూతనంగా ఎన్నికైన పి ఎస్ టి ఎస్ కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు, అధ్యక్షులుగా కొక్కిరాల సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శిగా దుంపేట తిరుపతి, కోశాధికారిగా జిరెడ్డి మహేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు గా టీ రమణారెడ్డి కోఆర్డినేటర్ గా ఏలేటిచంద్రారెడ్డి , క్లబ్ మెంబర్షిప్ చైర్ పర్సన్ గా వన్నెల అంజనా రెడ్డి,కమ్యూనికేషన్ చైర్పర్సన్ గా మురళి, సర్వీస్ చైర్ పర్సన్ గడ్డం నంది రెడ్డి,క్యాంపు కోఆర్డినేటర్ గా సంతోష్ కుమార్, మిగతా కార్యవర్గ సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం ముఖ్య అతిథి మోర బద్రేశం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి మంచి సేవా కార్యక్రమాలు చేసి అద్భుతమైన ఆదర్శమైన క్లబ్ గా నిలవాలని ఆకాంక్షి స్తూ కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## సహకార సంఘాల పదవీకాలం మరో 6 నెలలు పొడిగింపు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

రాష్ట్రం లోని ప్యాక్స్,డిసిసిబి, టెస్కాబ్ ల పదవీకాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం గురువారం జీ వో నెం.386 జారీ చేసింది. గత ఫిబ్రవరి లో సహకార సంఘాల పదవీకాలం ముగియగా జీవో నెంబర్ 74 ద్వారా ఆరు నెలల పాటు పొడిగించారు. పొడిగించిన పదవి కాలం గురువారంతో ముగియగా ప్రస్తుత పరిస్థితులలో ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాకపోవడంతో మరో ఆరు నెలల పాటు ప్రస్తుత పాలకవర్గ పదవీకాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు విడుదల జారీ చేసింది.

## విద్యార్థులకు బూట్లు, టై బెల్టులు పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం బూట్లు, సాక్సులను పంపిణీ చేశారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసం శ్రీనివాస్ టైలు,బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారిని సీతాలక్ష్మి మాట్లాడుతూ వివేకానంద యువజన సంఘం సభ్యుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్ రమాదేవి సాయి దివ్య సౌమ్య, వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు గంగాధర్, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెంచే విధంగా నిజాయితీగా పని చేయాలి






**-బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి**

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**-గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో తనిఖీలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

పోలీసుల గౌరవ మర్యాదలు పెంపొందించే విధంగా క్రమశిక్షణ, నిజాయితీతో పోలీస్ అధికారులు పనిచేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సిపి తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతోపాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు వివరాలు, వారిపై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు, వారి కదలికల గురించి, అనుమానితులు, కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్, ఇతర నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులకు స్పందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ తెలిపారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది యొక్క పని తీరుని సిపి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సిపి, డిసిపి చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు భూమేష్, రమేష్ పాల్గొన్నారు.

# ఎగువ మానేరు ప్రాజెక్ట్‌ను పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ

**ప్రస్తుతం నీటి నిలువ, ఇన్ ఫ్లో తదితర అంశాలపై ఆరా**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



భారీ వర్షాల నేపథ్యంలో గంభీరావుపేట మండలంలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. ప్రాజెక్టులోని నీటిమట్టాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటి నిలువ ఎంత ఉంది, ఇన్ ఫ్లో, ప్రాజెక్టు పూర్తి సామర్థం ఎంత ఉంది అన్న అంశాలపై నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం రెండు టీఎంసీలని ప్రస్తుతం 1.3 టీఎంసి నీళ్లు ఉన్నాయని ఎగువ నుంచి 400 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లోగా వస్తుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వరద ఇలాగే కొనసాగితే పది రోజుల్లో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుతుందని వారు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో మొత్తం 13 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తుందని, ఎడమ కాలువ కింద 700 ఎకరాలు, కుడికాలువ కింద 12 వేలకు పైన ఎకరాలు సాగు అవుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డ్యామ్ గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షి ంచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. డ్యామ్ పూర్తిస్థాయిలో నిండితే ఎక్కువైన నీటిని కాలువల ద్వారా విడుదల చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, ఈఈ ప్రశాంత్ కుమార్, నర్సింగ్, తహసిల్దార్ మారుతి రెడ్డి తోపాటు రెవెన్యూ సిబ్బంది మరియు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్**

**రుద్రంగి ప్రభాతవార్త:**



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారంరుద్రంగి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో రుద్రంగి మండల పరిధిలో 4 లక్షల 37 వేల విలువ గల 13 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయానికి ద్వారా పేద ప్రజలకు చికిత్స అనంతరం ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అలాగే మన ప్రాంతంలో ఎల్ఓసిల ద్వార అనేకమంది ప్రజలకు అనారోగ్య సమస్యలకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 18 నేలలో సుమారు 1 లక్ష కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు..ఎరువుల కు సంబంధించిన ప్రతి గ్రామంలో వ్యవసాయదారులు వేసిన పంటల ఆధారంగా ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులకు ఏదైనా ఇబ్బంది తెలెత్తితే వారికి సూచనలు సలహాలు ఇవ్వాలి కానీ కావాలని కొందరు ఇబ్బందికరమైన పరిస్థితులు తీసుకు వస్తున్నారని అలా చేయడం సరికాదు అన్నారు. నాగారం చెరువు ప్రాజెక్టు ఎల్లయ్య ఫెడర్ చానల్ కాలువ మరమ్మత్తుకు 15 లక్షల 37 వెలు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నటరాజ్, ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, మాజీ మాజీ సర్పంచ్ తర్రే ప్రభాలత, మాజీ ఉపసర్పంచ్ బైరా గంగ మల్లయ్య, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగ నరసయ్య, తర్రే మనోహర్ , గండి నారాయణ, పల్లి గంగాధర్, తర్రే లింగం కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజు అధికారుల నిరసన

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు 3వ రోజు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పిఆర్‌పి, ఇతర సమస్యలను వెంటనే యాజమాన్యం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ బిఇసి పొనగోటి శ్రీనివాస్, బిఇసి వైస్ ప్రెసిడెంట్ మల్లేశం, ఏరియా ప్రెసిడెంట్ పెరుమాల శ్రీనివాస్, డాక్టర్ విష్ణు, కోల మల్లేష్, రమేష్, దామోదర్, క్రాంతి కుమార్, డి.ౖబెద్య తదితరులున్నారు.

# 150 కోట్లతో పట్టణ అభివృద్ధి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



150 కోట్లతో జగిత్యాల పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలో 41 42 43 46 వార్డులలో 1 కోటి 30 లక్షలతో గురువారం అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగింది అన్నారు 150 కోట్ల తో జగిత్యాల పట్టణంలో అభివృధి పనులు జరుగుతున్నాయి అభివృద్ధి తో పాటు పచ్చదనం పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారుప్రజల సహకారం తోనే పట్టణం అభివృద్ధి సాధ్యం అన్నారుజగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలని మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం 20 కోట్ల నిధులు మంజూరు చేయటం జరిగింది అధికారులు త్వరిత గతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారుఅభివృద్ధి పనుల విషయంలో ఆటంకం కలిగించవద్దు అని ప్రతిపక్షాలను కోరుతున్నా అన్నారు.40 ఇండ్లు కట్టని నాయకులు ఇతర నియోజకవర్గం నుండి ఇక్కడికి వచ్చి 4500 ఇండ్ల మౌలిక వసతులు పై మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు.ప్రజలు మున్సిపల్ సిబ్బందికి తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలి అన్నారు.నా ఇంటి నుండే తడి పొడి చెత్త సేకరణ ప్రారంభం కావాలి..చెత్త సేకరణ వేరు చేయకుంటే చెత్త తీసుకోవద్దు అని మున్సిపల్ కార్మికులను కోరుతున్నా...ఏదో ఒక సందర్భంలో మార్పు రావాలీఅన్నారు. డంపింగ్ యార్డు లో ప్రహారీకి 2 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి... ఇప్పటి వరకే 5 కోట్ల నిధులు చెత్త శుద్ధికి మంజూరు చేయటం జరిగింది అన్నారు.పచ్చదనం పరిశుభ్రత విషయం లో జగిత్యాల ఆదర్శంగా ఉండేలా చేయాల్సిన బాధ్యత అందరిదీ అన్నారు.రాజకీయాలకు అతీతంగా పట్టణం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.పట్టణం అభివృద్ధికి ప్రజలకు సేవలకు గాను ప్రతి వార్డుకు వార్డు అధికారులను ప్రభుత్వం నియమించింది.వచ్చే ఎన్నికల కోసం కాదు వచ్చే తరం కోసం పనిచేయాలి...పట్టణంలో అత్యధికం గా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జగిత్యాల లోఅన్నారు.అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం.203 కోట్ల తో నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ,మన్సూర్,నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,ఖాజిం అలీ,కో ఆప్షన్ హసిబొద్దిన్,మాజీ కౌన్సిలర్ లు కప్పల శ్రీకాంత్, ఫిర్దోస్ తరుణం,బాలే శంకర్,తోటమల్లికార్జున్,కూతురు పద్మ శేఖర్,కూతురు రాజేష్,బోడ్ల జగదీష్ ,డిష్ జగన్ పంబాల రాము,అహమ్మద్,అంగడి సాయి, ఎ ఓ శ్రీనివాస్ డి ఈ ఆనంద్,వరుణ్, ఎ ఈ శరన్ అనిల్, పెద్దింటి రాజు, దుమాల రాజ్ కుమార్,ఫిరోజ్,జావేద్, జమీల్,లింగారెడ్డి,గంగాధర్,వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.